K. YUGANDHAR SHETTY
Cell: 9848823838
7207047149
VASAVI EXPRESS
INTERNATIONAL COURIERS & LOGISTICS
E-mail: yuga792@gmail.com
# 7-1-61/B, Daram Karam Road, Beside GHMC Ground, Ameerpet, Hyderabad - 500016, T.S., INDIA

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY
CELL:9885624338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRNAKA

సంపుటి: 3 సంచిక: 220, పేజీలు - 09
శనివారం, నవంబర్ 11, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# ఎంత నమ్మినం బ్రో

## - చివరి నిమిషంలో అభ్యర్థులపై పార్టీల దెబ్బ

- ఊరించి, ఉసూరుమనిపించిన పార్టీ అధిష్టానాలు
- చివరి నిమిషంలో అభ్యర్థులకు పార్టీల ఊహించని ట్విస్టులు
- అభ్యర్థుల లిస్టులో పేరున్నను మరోకరికి బి-ఫామ్స్
- అన్ని పార్టీలలో ఇదేతంతు
- పార్టీ అధిష్టానం పై ఉసూరుమన్న అభ్యర్థులు
- కొందరు కన్నీళ్లు, మరికొందరు రెబెల్స్ గా పోటీ




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) "తలచినదే జరిగినదా దైవం ఎందులకు.. జరిగినదే తలచితివా శాంతి లేదు నీకు" అన్న పరిస్థితి ఎదురైంది తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఆశావహుల పరిస్థితి. ఎన్నికల్లో తమకే టికెట్ వస్తుందని నమ్మకం పెట్టుకోవటం వేరు మీకే టికెట్ అని పార్టీ అధిష్ఠానాలు ప్రకటించి జాబితాల్లో పేర్లు కూడా అచ్చేసి చివరి క్షణంలో బీ-ఫామ్ మాత్రం ఇంకోకరికి ఇవ్వటమనేది ఏదైతో ఉందో అది ఊహించని ట్విస్ట్ అనాలో ధోకా అనాలో ఆ నేతలు చెప్తేనే బాగుంటుంది. అయితే ఈ పరిస్థితి ఏదో ఓ పార్టీలోని ఒక వ్యక్తితో లేదా ఇద్దరికో ఎదురైంది కాదండోయ్. బీఆర్ఎస్‌తో సహా దాదాపు అన్ని పార్టీల్లో ఇదే జరిగింది. అందులోనూ బీజేపీ, కాంగ్రెస్ పార్టీల్లో ఈ ట్విస్టుల పర్వం కొంచెం ఎక్కువగా జరిగింది. పార్టీ నాయకత్వమే ప్రకటించాక అనుమానమేందుకు తామే అభ్యర్థులమని క్షేత్రస్థాయిలో ప్రచార రథాలేసుకుని క్యాపెయినింగ్ కూడా స్టార్ చేస్తే చివరికి సారీ బ్రో ఈసారికి ఇలా కానిద్దం బెటర్ లక్ నెక్స్ట్ టైం.. అని చావు కబురు చల్లగా చెప్పారు. కొందరికైతే వాళ్లను మార్చిన విషయం కూడా మీడియాల్లో వార్తలు చూసి తెలుసుకోవాల్సిన పరిస్థితి. ఇలా చివరి నిమిషంలో ఊహించని ట్విస్ట్‌ను రుచి చూసిన వారు చాలా మందే ఉన్నారు. అందులో అధికార పార్టీ అయిన బీఆర్ఎస్ అలంపూర్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహంను ప్రకటించి బీ ఫామ్ ఇచ్చే సమయానికి విజయుడుకు ఇచ్చి

6లో ▶

# ఢిల్లీలో సరిబేసి నిబంధనకు బ్రేక్

## - కీలక ప్రకటన చేసిన ప్రభుత్వం

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కాలుష్య నియంత్రణకు సరిబేసి వాహన విధానాన్ని అమలు చేయాలని భావించిన ఢిల్లీ ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. నవంబర్ 13 నుంచి ఈ విధానాన్ని అమలు చేయాలని అనుకున్నా ప్రస్తుతానికి దాన్ని వాయిదా వేస్తున్నట్టు ప్రకటించింది. అకస్మాత్తుగా వర్షం కురవడం వల్ల గాలి నాణ్యత కొంత వరకూ మెరుగు పడింది. ఈ క్రమంలోనే సరిబేసి విధానంపై వెనక్కి తగ్గింది. ఢిల్లీ పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ అధికారికంగా ఈ ప్రకటన చేశారు. ఈ విషయం సుప్రీంకోర్టు వరకూ వెళ్లినప్పటికీ కోర్టు ప్రభుత్వానికే నిర్ణయాన్ని వదిలేసింది. సరిబేసి విధానం అమలు చేయడం వల్ల ఎంత వరకూ కాలుష్యం తగ్గే అవకాశముందో చెప్పాలని గత వారమే సుప్రీంకోర్టు ప్రభుత్వానికి ఆదేశాలిచ్చింది. ఆ తరవాత కోర్టులో దీనిపై విచారణ జరిగింది. ఈ క్రమంలోనే "తుది నిర్ణయం ప్రభుత్వానిదే" అని స్పష్టం చేసింది. ఈ మేరకు ఆలోచించిన ఢిల్లీ ప్రభుత్వం ప్రస్తుతానికి ఆ విధానాన్ని ఉపసంహరించుకుంటున్నట్టు వెల్లడించింది. ప్రస్తుతానికి ఢిల్లీలో కాలుష్యం



6లో ▶

# గగ్గోలు "కుట్ర"

**(అనంచిన్ని వెంకటేశ్వరావు, పరిశోధన పాత్రికేయులు, 9440000009)**

మేడిగడ్డ బ్యారేజీ కుంగడానికి కారణం "కుట్ర" అంటూ మొన్నటివరకూ గగ్గోలు పెట్టిన అధికార యంత్రాంగం, జనాల్లో నవ్వులపాలవుతున్నామని గ్రహించి "కుట్ర" కాదు అని బహిరంగంగా ప్రకటించాల్సి వచ్చింది.



**ఈ ప్రకటన వచ్చి**



**ఒక్కరోజు ముగియకముందే..**

బ్యారేజీ కుంగడానికి కారణం కింద ఉన్న "ఇసుక కదలడమే" అంటూ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ స్థాయి గల ఒక ఐఏఎస్ అధికారి ఈ ప్రకటన చేయడం ప్రభుత్వాన్ని మరింత నవ్వులపాలు చేస్తున్నది. ఇక్కడ డిజైన్ లోపం కానీ, నిర్మాణ లోపం కానీ ఏమాత్రం లేదట. నిర్మాణ లోపం ఉంటే మొత్తం బ్యారేజి కొట్టుకు పోయేదట.

**ఇలా సాగింది ఈ పెద్దమనిషి వివరణ..**

ఇంజనీరింగ్ పరిజ్ఞానం పక్కకు పెట్టండి, కనీసం ఇంగిత జ్ఞానం ఉన్నా ఇలాంటి మాటలు ఎవరూ మాట్లాడరు. భూ పరీక్షలు

6లో ▶

# ధనిక రాష్ట్రానికి పేద సీఎం

## - కాళేశ్వరం కమీషన్లన్ని ఎక్కడ దాచారో.?



**హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల పర్వం శుక్రవారంతో ముగిసింది. అయితే సీఎం కేసీఆర్ నామినేషన్ ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. తాను ఓ పెదకాపునని చెప్పుకునే సీఎం కేసీఆర్ పేరు మీద ఒక్క గుంట కూడా లేకపోవటం, తన పేరు మీద ఒక్క కారు కూడా లేదని పేర్కొనటం ఇప్పుడు సర్వత్రా ఆసక్తికరంగా మారింది. కాగా సీఎం కేసీఆర్

6లో ▶

# జగన్ కాన్వాయ్‌లో వాహనాలు ఢీ

- డ్రైవర్ అప్రమత్తతతో తప్పిన ప్రమాదం
- ముఖ్యమంత్రి జగన్‌కు తప్పిన ప్రమాదం
- కాన్వాయ్‌లో రెండు వాహనాలు ఢీ
- కడప జిల్లా వేముల సమీపంలో ఘటన

**కడప (ప్రశ్న న్యూస్)** వైఎస్సార్ కడప ఇడుపులపాయ పర్యటనలో ఉన్న సీఎం జగన్ కాన్వాయ్ శుక్రవారం స్వల్ప ప్రమాదానికి గురైంది. సీఎం వాహనాన్ని ఆయన కాన్వాయ్ లో మరో వాహనం ఢీకొట్టింది. దీంతో సీఎం జగన్ వాహనం దిగి వేరే వాహనంలో ఇడుపులపాయ ఎస్టేట్ కు వెళ్లారు. కాన్వాయ్ లో వాహనాలు వెళ్తుండగా ముందున్న వాహనం వేగం తగ్గడంతో వెనుక వాహనం ఢీకొట్టింది. వేముల మండలం వైసీపీ నేతలతో సమీక్ష అనంతరం ఇడుపులపాయ ఎస్టేట్ కు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. కాగా, ఇడుపుల పాయ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో కడపకు వెళ్లి అక్కడి నుంచి విజయవాడ చేరుకుంటారు.

**అభివృద్ధి పనులకు శ్రీకారం**

సీఎం జగన్ తన 2 రోజుల కడప పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. శుక్రవారం ఉదయం ఇడుపులపాయ ఆర్కే వ్యాలీలో రూ.1.75 కోట్లతో నిర్మించిన పోలీస్ స్టేషన్, రూ.2.75 కోట్లతో నిర్మించిన జమ్మలమడుగు పోలీస్ స్టేషన్లను ప్రారంభించారు. అనంతరం అర్జీదారుల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. అనంతరం ఎకో పార్కులో



పులివెందుల నియోజకవర్గం అభివృద్ధి పనులపై వేముల మండలం ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు.

**అభివృద్ధి పనులివే**

గురువారం జిల్లాకు విచ్చేసిన సీఎం జగన్ పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో రూ. 64.54 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. భాకరాపురం రింగురోడ్డు సర్కిల్ లో 4 ఎకరాల విస్తీర్ణంలో రూ.4.54 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ దేవాలయం ప్రారంభం.లి రూ.9.96 కోట్ల పాడా నిధులతో ఏపీ కార్ల్ నందు నిర్మించిన అగ్రికల్చర్ అండ్ హార్టికల్చర్ కాలేజీల ప్రారంభం. ఈ కళాశాలలో బీఎస్సీ అగ్రికల్చర్, హార్టికల్చర్ కు సంబంధించి బీఎస్సీ హార్టికల్చర్ 61 సీట్లతో కోర్సులను అందిస్తున్నాయి.లి ఏపీ కార్ల్ నందు రూ. 11 కోట్లతో నిర్మించిన స్టేట్ ఆఫ్ ఆర్ట్ సెంట్రల్ టెస్టింగ్

6లో ▶

# ఓ కుట్రతో సీఎం కామారెడ్డికి వస్తున్నడు

## - ఈ బరితెగించిన వ్యక్తిని భూమ్మీదే చూడలే

కామారెడ్డి (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి కేసీఆర్ మాస్టర్ ప్లాన్ పేరుతో ఓ కుట్రతో కామారెడ్డికి వస్తున్నడని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఆరోజు మాస్టర్ ప్లాన్ రద్దు కోసం రైతులు దీక్ష చేస్తే రాలేదని ఇప్పుడు ఓట్ల కోసం వస్తున్నడని విమర్శించారు. కేసీఆర్ తనను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని అడుగుతూ సిగ్గుతప్పిపోయాడని విమర్శించారు. ఇంత బరితెగించిన వ్యక్తిని భూమ్మీదనే చూడలేదని రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కామారెడ్డిలో రేవంత్ రెడ్డి నామినేషన్ వేసిన అనంతరం, బీసీ డిక్లరేషన్ పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో రేవంత్ రెడ్డి సుదీర్ఘంగా మాట్లాడారు. "కేసీఆర్ మీద గంపగోవర్ధన్ కూడా ఫీల్ అవుతున్నడు. నా



సీటే కావాల్సొచ్చిందా? అని తిట్టుకుంటున్నడు. తెలంగాణకు రెండు సార్లు ముఖ్యమంత్రి చేస్తే లక్ష కోట్లు దోచుకున్నవు. హైదరాబాద్ లో వేల ఎకరాలు, జన్వాడ ఫాంహౌస్ లాంటివి ఎన్నో కట్టుకున్నరు.

**కామారెడ్డి రైతులు చనిపోయినా పట్టించుకోలేదు**

2015లో తనను కేసీఆర్ జైలుకు పంపిన సమయంలో లింబయ్య అనే కామారెడ్డి రైతు దిక్కుతోచక హైదరాబాద్‌లో

6లో ▶

# ఓటమి భయంతోనే ఇలా చేస్తున్నారు

## - నారా లోకేశ్ విమర్శలు



అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో ఫ్యాక్షన్ పాలన నడుస్తోందని, శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మండిపడ్డారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం భీమవరంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మునిరత్నం పై వైసీపీ నేత చెవిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అనుచరులు హత్యాయత్నం చేయడం దారుణమని మండిపడ్డారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు సైతం ఈ దాడిని తీవ్రంగా ఖండించారు.

**ఓటమి భయంతోనే**

వైసీపీ నేతలు ఓటమి

6లో ▶

# కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్



తెలగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు నెలల్లో కుల గణన నిర్వహించి జనాభా ఆధారంగా బీసీ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. బీసీ-డీలో ఉన్న ముదిరాజులను బీసీ-ఏ లోకి మారుస్తామని, నేత కార్మికులకు 50 ఏళ్లు దాటితే పెన్షన్లు ఇస్తామని హామీ ఇచ్చింది. శుక్రవారం కామారెడ్డి లో జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో బీసీ డిక్లరేషన్‌ను కాంగ్రెస్ ప్రకటించింది.

కర్నాటక సీఎం సిద్ధరామయ్య, పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, షబ్బీర్ అలీతో, టీజేఎస్ చీఫ్ కోదండరామ్, కమ్యూనిస్టు ముఖ్య నేతలతో పాటు పలువురు నాయకులు హాజరైన ఈ సభలో బీసీలకు కీలక హామీలు ఇచ్చింది.

6లో ▶

# కేసీఆర్ చేతిలోనే తెలంగాణ సేఫ్

## - అబద్ధాల కాంగ్రెస్, బీజేపీకి డిపాజిట్ల గల్లంతంటూ హరీశ్

**సిద్ధిపేట (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ చేతిలో తెలంగాణ రాష్ట్రం సురక్షితంగా ఉందన్నారు మంత్రి హరీశ్ రావు . అబద్ధాలతో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ కుట్రలు



చేస్తున్నదని మండిపడ్డారు. శుక్రవారం కాంగ్రెస్ బ్లాక్ ప్రెసిడెంట్ ముశినం శ్రీనివాస్ (మాంగోలు), కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, ఎన్ఎస్‌యూఐ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు శ్రావణ్ తదితరులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు హరీశ్ రావు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ చంటి పిల్ల కన్న తల్లి చేతుల్లో ఎంత క్షేమంగా ఉంటుందో కేసీఆర్ చేతుల్లో తెలంగాణ అంత సురక్షితంగా

6లో ▶

# తెలంగాణలో ముగిసిన నామినేషన్ల ఘట్టం

## - ఇక బుజ్జగింపులు పర్వం మొదలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో నామినేషన్ల ఘట్టం ముగిసింది. మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్ల గడువు ముగియగా, గడువు లోపు సంబంధిత రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో నామినేషన్ వేసేందుకు లైన్ లో ఉన్న

6లో ▶

# ఉజ్వలభవిష్యత్తు కై అవగాహాన సదస్సు నిర్వహించిన నారాయణ విద్యాసంస్థలు





శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) నేటి పోటీ ప్రపంచంలో ఎలా స్థిరపడాలి అని సతమతమవుతూ, సందిగ్ధంలో జీవిస్తున్న 10వ తరగతి విద్యార్థులకు, కూకట్పల్లి జోన్ నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం,ఏజీఎం వేణు గోపాల్ రావు గారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేసారు. ఎండీజీసి ఓఎస్, ఇఎల్ పీ, మాదీనాగూడ లోని కిన్నెర గ్రాండ్ హోటల్ లో జరిగిన ఈ సదస్సు కు ముఖ్య అతిథిగా విజయ్ టెక్కి,ఆర్ %డ%డి హెడ్ నారాయణ సి ఓ స్కూల్స్ మాట్లాడుతూ, భవిష్యత్తు ప్రణాళిక ఎలా ఉండాలి, 10వ తరగతి తర్వాత ఎలాంటి విద్యను అభ్యసించాలి, ఎక్కువ అవకాశాలు ఏ విభాగంలో ఉంటాయి, ఏది సులభం,ఏది కష్టతరం, జీవితంలో ఎప్పుడు ఉన్నతమైన స్థాయిలో స్థిరపడి, సఫలీకృతం అవ్వగలము, అనే అంశాల గురించి చాలా స్పష్టంగా వివరించారు.ఏజిఎం వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థుల జీవన ప్రగతికి వారి అభిరుచులు తోడైతే జీవితం సుఖమయం అవుతుందని ఉన్నత విలువలతో కూడిన విజ్ఞానవంతమైన సమాజం కావాలంటే విద్యార్థులు వేసే ప్రతి అడుగు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. తల్లిదండ్రుల, విద్యార్థుల సందేహాలకు ప్రశ్నలకు పాఠశాల ప్రధాన అధ్యాపక బృందం స్పష్టతను సమాధానాలను అందించింది.ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ ఏజిఎం కూకట్పల్లి జోన్ , విజయ్ టెక్కి గారు కోర్ డీన్స్, ప్రిన్సిపల్స్, రీజినల్ ఇంచార్జీ లు, ఏవోలు, సాఫ్ట్ స్కిల్స్ బృందం ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవము

శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) భారతరత్న మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ ఆధునిక విద్యకు ఆద్యుడు మరియు సమగ్ర విద్యా విధాన రూపకల్పనకు పునాదులు వేశారని ఆచార్య కృష్ణయ్య రావుల అన్నారు. ఈరోజు జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయదుర్గ ప్రభుత్వ జూనియర్ కళాశాల, మధురానగర్ నందు విద్యార్థిని విద్యార్థులకు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య కృష్ణయ్య రావుల హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం,ఈ సందర్భంలో భారతరత్న మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ చిత్ర పటానికి పుష్పాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అధ్యక్షత వహించారు. ముఖ్యమైన అతిథి ఆచార్య రావుల విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ జన్మదినమైన నవంబరు 11వ తారీఖును 2008వ సంవత్సరము నుండి జాతీయ విద్యా దినోత్సవంగా ప్రతి సంవత్సరము ఒక నినాదంతో జరుపుకుంటున్నాము. ఈ సంవత్సరపు విద్యకు ప్రాధాన్యత ఇచ్చే అంశాలపై ప్రజలలో విద్యా దినోత్సవాన్ని విద్య యొక్క ఆవశ్యకత, ప్రయోజనాలు, దేశ, వ్యక్తిగత ప్రయోజనాలకు సంబంధించిన అంశాలను ప్రజలలో అవగాహన పెంచుట సంపూర్ణ అక్షరాస్యత సాధించుటయే దీని ముఖ్య ఉద్దేశం అని అన్నారు. అబ్దుల్ కలామ్ ఆజాద్ మనకు స్వాతంత్ర్యము సముపార్జించిన ప్రముఖ నాయకులలో వీరు కూడా ఒకరు. ఆయన గొప్ప రాజనీతిజ్ఞుడు. బహుభాషా కోవిదుడు. సాహితీవేత్త, రచయిత, సంపాదకుడు. అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షునిగా కూడా పనిచేశారు. హిందూ ముస్లిం ఐక్యతకు, మత సామరస్యానికి కృషి చేశారు. భారత రాజ్యాంగ పరిషత్ సభ్యునిగా కూడా పనిచేశారు. స్వతంత్ర భారతావని తొలి విద్యా శాఖా మంత్రిగా దేశములో ఆధునిక, సాంకేతిక విద్యా విధానాన్ని తీసుకురావడానికి తనవంతు కృషి చేశారు.బ్రిటిష్ కాలంలో నిర్లక్ష్యానికి గురైన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, సంగీత సాహిత్య వికాసానికి చేయూత నిచ్చి సంగీత, సాహిత్య, లలితకళల అకాడమీలను ఏర్పాటు చేశారు. బాలికల, గ్రామీణ విద్య కోసం, వయోజన అక్షరాస్యతకై కృషి చేశారు.నేడు ప్రపంచ వ్యాప్తంగా విద్యా వ్యవస్థలో పెను మార్పులు సంభవించి నూతన సాంకేతిక ఆవిష్కరణలు జరుగుతున్నాయి. పోటీ తత్వం పెరుగుతున్నది భారతీయ విద్యార్థులు వీటిని అందిపుచ్చుకోవాలంటే నైపుణ్యాలను పెంపొందించుకోవలసిన ఆవశ్యకం ఉంది. ఆ దిశగా భారత ప్రభుత్వం నైపుణ్యాలను



పెంచటానికి ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ భాషలలో స్కిల్స్ పెరగడానికి నూతన విద్యా విధానాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. మానవుని సర్వతోముఖాభివృద్ధి కేవలం విద్య ద్వారానే కావున, విలువలతో కూడిన గుణాత్మకమైన విద్యను అందిపుచ్చుకుని ప్రపంచ స్థాయి విద్యార్థులతో దీటుగా రాణించి, దేశాభివృద్ధికి పాటు పడటంతో పాటు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యా బుద్ధులు నేర్పిన గురువులకు, మాతృ భాషకు, మాతృ గ్రామానికి, మాతృదేశానికి వన్నె తెచ్చే విధంగా ప్రవర్తించాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు %ఖ%. వెంకన్న, %దీ%. రాఘవేందర్ మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విష్ణు ప్రసాద్, జనార్ధన్, అమ్మయ్య చౌదరి, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీస్సులతో నామినేషన్ దాఖలు.

- మీ ఆడబిడ్డగా వస్తున్న నన్ను ఆశీర్వదించండి...!!
- నర్సాపూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) నర్సాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సునీత లక్ష్మారెడ్డి రాష్ట్ర మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు.ఎమ్మెల్యే మదన్ రెడ్డి. తో కలిసి శుక్రవారం నాడు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు ఈ సందర్భంగా కొల్చారం మండల వ్యాప్తంగా పలు గ్రామాల నుండి బిఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో నర్సాపూర్ కు బయల్దేరారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కొల్చారం మండల అధ్యక్షుడు రాంపల్లి గౌరీ శంకర్ జడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ ఎంపీపీ మంజుల కాశీనాథ్ మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలో కొల్చారం మండలంలోని సునీత లక్ష్మారెడ్డికి భారీ మెజార్టీతో గెలిపించుకొని కెసిఆర్ కు బహుమతిగా ఇస్తామని వారు తెలిపారు కొల్చారం మండల ప్రజలు అలోచించి ఓటు వేస్తే నర్సాపూర్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుదని పేర్కొన్నారు కాంగ్రెస్, బిజెపి చెప్పే మాయమాటలు విని మోసపోవద్దని, 11 సార్లు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏమి అభివృద్ధి చేసిందని ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ 10 ఏళ్ళ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిదని వివరించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని వర్గాల



ప్రజల సంక్షేమం కోసం వివిధ పథకాల ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. రైతులకు పంటల సాగుకు 24 గంటల కరెంట్ సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. రైతు భీమా, రైతు బంధు పథకాలను ప్రవేశ పెట్టింట్లు చెప్పారు. కల్యాణలక్ష్మి పథకం కింద అడబిడ్డల పెళ్లి కోసం రూ. 1, 00,116 అందచేస్తున్నామని, అధికారంలోకి వస్తే మరింత పెచ్చుకొనున్నామని తెలిపారు. సౌభాగ్య లక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు రూ. 3,000 పింఛన్ ఇవ్వనున్నాట్లు పేర్కొన్నారు. ఇవే కాకుండా మరెన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ దేనని పేర్కొన్నారు ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి కేవలం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిలో ముందుకు పోతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని వారు తెలిపారు. కార్యక్రమంలో కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌరీ శంకర్ , జడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ ,



ఎంపీపీ మంజుల కాశీనాథ్ , బిఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు , డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ , మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకుడు రవితేజ రెడ్డి, డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సావిత్రి రెడ్డి వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి సర్పంచులు మంజుల సత్యనారాయణ గౌడ్, మన్నె శ్రీనివాస్ మోతి పాండు, కర్రే లక్ష్మయ్య, నెల్లికిష్టయ్య గడ్డమీది నాగరాణి నర్సింలు చలం లక్ష్మీ యాదగిరి గోదావరి ఉమా రాజా గౌడ్ ఎంపీటీసీలు ఉదయ వేమారెడ్డి, భాగ్యలక్ష్మి సిద్ధిరాములు ఎల్లేశం, అరుణ కృష్ణ గౌడ్ ఏడుపాయల డైరెక్టర్లు కొమ్ముల యాద గౌడ్ బాగా రెడ్డి బిఆర్ఎస్ నాయకులు నాయిని వెంకట్ గౌడ్, ఆయా గ్రామాల బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు లింగంపల్లి మల్లేశం, రాజా గౌడ్, మల్లేశం, దుర్గాప్రసాద్ గౌడ్ , బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గ రథం నిర్లక్ష్యానికి గురవుతోంది

**నిర్వహణ లేక చెత్తలో స్వర్గ రథం**

**పట్టించుకునే నాధుడే లేడా**



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో స్వర్గ రథాన్ని బహుమతిగా నల్ల హనుమంత్ రెడ్డి, ఎంపీపీ నల్లసారిక హనుమంతు రెడ్డి వారి నానమ్మ జ్ఞాపకార్థమై తయారు చేయించి ఇచ్చారు. ఇచ్చిన దగ్గర్నుంచి నిర్వహణ లేక నిరాధారణకు గురవుతున్న వాహనం చెత్తకుప్పలో ఉంచేసి చోద్యం చూస్తున్నారు. ప్రజాప్రతినిధులే కాకుండా ఎవరైనా సరే దానికి దాతలుగా వచ్చి దాని డ్యామేజ్ కాకుండా రేకులు వేసుకోవచ్చు దాంతోపాటు చనిపోయిన వ్యక్తుల్ని ఉంచే ఫ్రిడ్జ్ కూడా చిన్నోల్ల నడిపి వెంకన్న వారు దాన్ని కూడా స్మశాన వాటికలో ఒక రూమ్ లో ఉంచితే అందరికీ సహాయపడుతుంది. ఇలా చెత్తలో వదిలేస్తే ఎవరో దారి దొంగలు అప్పటి కొరకు పది రూపాయల కొరకు దిక్కులేని వ్యక్తులు కొందరు తాగుడుకు బానిసై అందులోనుండి మైకు వైరు ఏది దొరుకుతది తీసే అవకాశం ఉంది తస్కరించే అవకాశం ఉంది కాబట్టి దయచేసి వాటి రెండిటిని కాపాడి ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరుతున్న ధర్పల్లి మండల ప్రజలు పాలకులు స్పందించి వెంటనే మరమ్మత్తులు చేపించాలని ప్రజలు కోరుతున్నారు.

# శేరిలింగంపల్లి లో భారీ మెజారిటీతో గెలిచి గులాబి జెండా ఎగరవేస్తాం

- ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ
- రాబోయే ఎన్నికల్లో మా పూర్తిస్థాయి మద్దతు ప్రభుత్వ విప్ గాంధీ కే
-శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్
- మాజీ గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ సాయి బాబా
-రాష్టంలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ దే హ్యాట్రిక్ విజయం



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గుల్ మోహర్ పార్క్ కాలనీ, డోయెన్స్ కాలనీ, మేరీ గోల్డ్ అపార్ట్మెంట్స్, డైమండ్ ఓక్ అపార్ట్మెంట్స్ వాసులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ సాయి బాబా తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా గుల్ మోహర్ పార్క్ కాలనీ ,డోయెన్స్ కాలనీ, మేరీ గోల్డ్ అపార్ట్మెంట్స్, డైమండ్ ఓక్ అపార్ట్మెంట్స్ వాసులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మా పూర్తి స్థాయి మద్దతు ప్రభుత్వ విప్ గాంధీ కే ఉంటుందని, అన్ని విధాలుగా అండగా ఉండి అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని, ముఖ్యమంత్రి కేసీఆర్ కు కానుకగా ఇస్తామని ముక్తకంఠంతో పిలుపునిచ్చారు.ఈ



సంధర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రి కేటీఆర్ సహకారంతో అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో 9 వేల కోట్ల రూపాయల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అభివృద్ధి చేశామని, ముఖ్యమంత్రి కెసిఆర్ బంగారు తెలంగాణ నిర్మాణము కోసం ఎంతో కృషి చేస్తున్నారని, మహిళ పక్షపాతి ,మైనార్టీ ల సంక్షేమానికి కృషి చేస్తున్న దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని, అనేక సంక్షేమ పథకాలతో అలరిస్తున్నారు అనేక గొప్పసంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ దే నని ప్రభుత్వ విప్ గాంధీ తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్ , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సుబ్బారావు, శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్, సత్యనారాయణ రెడ్డి, సత్యనారాయణ, గులమోహర్ కాలనీ ప్రెసిడెంట్ ఖాసీం, మోహన్ రావు, %ఎ% రావు, రఘురాం, ప్రభాకర్ చారీ, శరత్,భవాని ప్రసాద్,చింత కింది రవీందర్ గౌడ్, పద్మారావు, మల్లేష్ యాదవ్,మల్లేష్ గౌడ్, శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రాక్టర్ అదుపుతప్పి డ్రైవర్ ఎర్రోళ్ల ప్రసాద్ మృతి



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ హొన్నాజిపెట్ గ్రామంలో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా డ్రైవర్ మృతి చెందారు.రోజు దినచర్య లాగా ఎర్రోళ్ల ప్రసాద్ ట్రాక్టర్ పై పనికి వెళ్ళాడు కట్టపై నుంచి వస్తుండగా ట్రాక్టర్ అదుపుతప్పి చెట్టుకు ఢీకొని డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన ఎర్రోళ్ల ప్రసాద్ శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వంశీకృష్ణ రెడ్డి అన్నారు.

# శ్రీశైల క్షేత్రంలో లోఅన్నప్రసాద వితరణకు పచ్చళ్ళ విరాళం



శ్రీశైలం (ప్రశ్న న్యూస్)దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణకు హైదరాబాద్ వాస్తవ్యులు ఆర్. శ్రీశైలం గౌడ్ పచ్చళ్ళను విరాళంగా అందజేశారు.కాగా 2 టన్నుల ఈ పచ్చళ్ళను అన్నప్రసాద వితరణలో భక్తులకు వడ్డించేందుకు దాతలు అందజేయడం జరిగింది. వీటిలో మామిడికాయ. నిమ్మకాయ పచ్చళ్ళు ఉన్నాయి.ఈ పచ్చళ్ళను సహాయ కార్యనిర్వహణాధికారి ఐ.ఎన్.వి. మోహన్, పర్యవేక్షకులు సి. మధుసూదన్ రెడ్డి సమక్షంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ ఈ పచ్చళ్ళ విలువ సుమారు రూ. 1,40,000/-లు దాకా ఉంటుందని తెలియజేశారు.

# శాసనసభ ఎన్నికల సందర్భంగా స్ట్రాంగ్ రూం లు, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన

## ఎన్నికల పోలీస్ పరిశీలకులు సంతోష్ కుమార్ తుకారాం డీఐజీ

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )ఈ నెల 30వ తేదిన జరుగబోయే శాసన సభ ఎన్నికలకు సంబంధించి మెదక్ బాయ్స్ కాలేజీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూం మరియు %ూ=% కాలేజీలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను ఎన్నికల పోలీస్ పరిశీలకులు సంతోష్ కుమార్ తుకారాం డీఐజీ జిల్లా ఎస్.పి శ్రీమతి పి.రోహిణి ప్రియదర్శిని తో కలసి పరిశీలించడం జరిగింది. పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను భద్రపరిచేందుకు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లను, అనువైన వసతులను ఏర్పాటును , కౌంటింగ్ కోసం ఏర్పాటు చేసిన గదులను పరిశీలించారు. పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలకు తీసుకుంటున్న చర్యలను ఎస్పీ వివరించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ తెలియజేశారు. కౌంటింగ్ మరియు స్ట్రాంగ్ రూమ్ గదులను పరిశీలించి, ఆయా గదుల్లో చేపడుతున్న అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు సలహాలు, సూచనలు చేశారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి కళాశాలలో ఏర్పాటు చేస్తున్న అవసరమైన చోట సీసీ కెమెరాలు, లైటింగ్, ఫాన్స్ , బ్యారీకేడ్లు, పార్కింగ్ వసతులు , ఇతర సౌకర్యాల గురించి ఎస్పీ పరిశీలకులకు వివారించారు . కౌంటింగ్ కేంద్రాలలో, స్ట్రాంగ్ రూం ల దగ్గర ఏలాంటి సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు చేపట్టి పనులు పూర్తి చేయించాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ డి.ఎస్.పి.శ్రీ.ఫణీంద్ర ,మెదక్ పట్టణ సి.ఐ శ్రీ.వెంకట్



,మెదక్ రూరల్ సిఐ శ్రీ.రాజశేఖర్ రెడ్డి ,హవేలిఘనాపూర్ ఎస్.ఐ శ్రీ.ఆనంద్ గౌడ్ ,సిబ్బంది పాల్గొన్నారు.

## నామినేషన్ వేసిన బీసీవై పార్టీ ఎమ్మెల్యే

# అభ్యర్థి గౌరిగారి అగమయ్య రజక

**-నర్సాపూర్ లో చెరకు రైతు జెండాదే**

**విజయకేతనంనర్సాపూర్ బీసీవై ఎమ్మెల్యే అభ్యర్థి**

**గౌరిగారి అగమయ్య రజక..!!!**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) నర్సాపూర్ నియోజకవర్గం బీసీవై పార్టీ(భారత చైతన్య యువజన పార్టీ)చెరకు రైతు గుర్తు విజయఢంకా మోగిస్తోందాన్ని నర్సాపూర్ బీసీవై పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరిగారి ఆగమయ్య రజక అన్నారు.శుక్రవారం గౌరిగారి అగమయ్య రజక తన అనుచరులతో పెద్ద ర్యాలీగా వెళ్లి నామినేషన్ నర్సాపూర్ ఆర్డీఓ కార్యాలయములో సమర్పించారు.ఈ సందర్బంగా మేడ్చల్ బీసీవై ఎమ్మెల్యే అభ్యర్థి ఓరుగంటి గౌరిగారి అగమయ్య రజక మాట్లాడుతూ.. నర్సాపూర్ నియోజకవర్గం ఉన్న అభివృద్ధిలో ఆమడదూరంలో ఉందన్నారు.సామాజిక తెలంగాణ కోసం బీసీవై పార్టీ కృషి చేస్తుందన్నారు.నర్సాపూర్ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి బీ సీవై పార్టీతోనే సాధ్యమన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో ఉన్న బీసీ, ఎస్సీ , ఎస్టీ,మైనార్టీ వర్గాల ప్రజలు బీసీవై పార్టీకి అండగా నిలుస్తారన్నారు.నర్సాపూర్ నుంచి ఎమ్మెల్యేలు గా గెలిచిన వారందరూ ఏనాడు నర్సాపూర్ అభివృద్ధి గురించి పట్టించుకొలేదన్నారు. నియోజకవర్గంలోని బహుజనులు ఏకమైతే బీసీవై పార్టీ చెరకు రైతు గుర్తు గెలుపు ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో బీసీవై నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల క్షేత్రం లో నిత్య అన్నదాన

# వితరణ కు రూ, లక్ష విరాళం




దాతకు బాండు అందజేస్తున్న ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి మరియు పర్యవేక్షకులు

శ్రీశైలం(ప్రశ్న న్యూస్ ) శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న నిత్య అన్నదానికి, బాపట్ల వాస్తవ్యులు బి. ఆనంద్ బాబు 1,00,000/- విరాళాన్ని ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఫణీంద్ర ప్రసాద్ మరియు పర్యవేక్షకులు టీ. హిమబిందు కు అందజేశారు. దాతకు స్వామి అమ్మవార్ల దర్శనం దేవస్థానం తరపున స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు లడ్డూ ప్రసాదం అందజేశారు.

# మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు

**విధులనుంచి కాంటాక్ట్ పిఈటి తొలగింపు**




జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల నియోజకవర్గం రాయికల్ మండలం మైతాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంటాక్ట్ పద్ధతిన పిఈటి విధులు నిర్వహిస్తున్న ఏ దేవేందర్ రెడ్డిని విధుల నుంచి తొలగిస్తున్నట్లు సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి వెల్లడించారు. సదరు ఉద్యోగి ఎన్నికల సందర్భంగా భూపతిపూర్ లో ఒక రాజకీయ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నట్టు నిరూపితమైందన్నారు. అతను ఎన్నికల ఎం సి సి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్టర్) నిబంధనలను అతిక్రమించినందున అతనిని విధుల నుంచి తొలగించినట్లు విద్యాశాఖ అధికారి వెల్లడించారు.

## ఎన్నికల పోలీస్ పరిశీలకులుగా వివేకానంద సింగ్



జగిత్యాల(ప్రశ్న న్యూస్) అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జగిత్యాల జిల్లాకు పోలీస్ పరిశీలకులుగా వచ్చిన మేఘాలయ ఐపీఎస్ కేడర్ కు చెందిన వివేకానంద సింగ్ పోలీస్ గెస్ట్ హౌస్ నందు జిల్లా ఎస్పీ సంప్రీత్ సింగ్ స్వాగతం తెలిపి పుష్పగుచ్చం అందించారు.

జిల్లాలో ఎన్నికల నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాటు, బార్డర్ చెక్ పోస్టులలో వాహనాల తనిఖీలు, అక్రమంగా రవాణా చేస్తున్న నగదు, విలువైన వస్తువులు, మద్యం వంటి స్వాధీనం, సమస్య ఆత్మక ప్రాంతాలు తీసుకుంటున్న చర్యల గురించి ఎస్పి వివరించారు. పారదర్శక ఎన్నికల నిర్వహణకు ప్రజలు నేరుగా ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులను 6302068249 మొబైల్ నెంబర్ కు ఫోన్ చేయవచ్చని జిల్లా ఎన్నికల పోలీసు పరిశీలకులు వివేకానందకు తెలిపారు.

# నామినేషన్ దాఖలు చేసిన

# శేరిలింగంపల్లి బిజెపి అభ్యర్థి రవికుమార్ యాదవ్

**- దారి పొడవునా బిజెపి పార్టీ అభ్యర్థి రవికుమార్ యాదవ్ నామినేషన్ దాఖలు ర్యాలీకి ఘన స్వాగతం**

**- సంపూర్ణ మద్దతు ప్రకటించిన ప్రజలు**

**- హొరెత్తించిన బ్యాండ్ మేళం, డప్పు దరువులు,పార్టీ శ్రేణులు, సీనియర్ నాయకులు, కార్యకర్తల నినాదాలు**

**- ఆలయాల్లో పూజలు,దర్గాలో ప్రార్థన ర్యాలీతో ప్రారంభించిన రవికుమార్ యాదవ్**

**- బిజెపి తోనే పేదల జీవితాల్లో వెలుగులు ఖాయం బిజెపి పార్టీ అభ్యర్థి రవికుమార్ యాదవ్**

శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) బిజెపి అధికారంలోకి వస్తే పేదల జీవితాలు బాగుపడతాయని బిజెపి పార్టీ అభ్యర్థి రవికుమార్ యాదవ్ అన్నారు.శుక్రవారం బిజెపి పార్టీ నాయకులు,పార్టీ శ్రేణులు,అభిమానులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరి శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డికి నామినేషన్ పత్రాలను అందించి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అశేష జనవాహిని నడుమ చేపట్టిన నామినేషన్ ర్యాలీ ఎన్నికలకు ముందే గెలుపు సునాయాసమని తేల్చి చెప్పిందన్నారు. రావన్న వెంట తామున్నామని..భారీ మెజారిటీతో గెలిపిస్తామన్న ప్రజలు,నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ



కనిపించిన జనసంద్రం మరింత బలాన్ని చేకూర్చిందని



రవికుమార్ యాదవ్ అన్నారు.

# మేడి పండుల మేడిగడ్డ బ్యారేజ్

**- నాసిరకం నిజమే**

**- నిద్రలో నిఘా సంస్థలు**

**- ఉదాసీనతతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు**

**- భారీస్థాయిలో ప్రజాధనం వృధా**

**- పర్యవేక్షణ లోపం**

**- మిగిలిన ప్రాజెక్టుల నాణ్యతపై అనుమానాలు**

**- 'ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక' ఆధ్వర్యంలో నిజ నిర్ధారణ కమిటీ స్పష్టం**



భూపాలపల్లి(ప్రశ్న న్యూస్) భూపాలపల్లి జిల్లా మేడిగడ్డ బ్యారేజ్ (లక్ష్మీ బ్యారేజ్)కి జరిగిన నష్టాన్ని పలువురు సీనియర్ జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాల నేతలు శుక్రవారం పరిశీలించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి వెళ్లిన జర్నలిస్టుల బృందం కాళేశ్వరం ప్రాజెక్టు, అన్నారం (సరస్వతి) బ్యారేజ్ , మేడిగడ్డ బ్యారేజ్ లను



సందర్శించింది. ఇటీవల బ్యారేజ్ పిల్లర్లు కుంగిపోయి డ్యాం పగుళ్లు పట్టిన విషయం తెలిసిందే. అయితే ఈ పరిస్థితిని పరిశీలించేందుకు హైదరాబాద్ నుంచి వచ్చిన జర్నలిస్టుల బృందాన్ని డ్యాం పరిశీలనకు వెళ్ళకుండా పోలీసులు తొలత అడ్డుకున్నారు. దీంతో బృందం ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉన్నతాధికారులతో ఫోన్ల ద్వారా సంప్రదింపులు జరిపిన తర్వాత జర్నలిస్టు సంఘాల నేతలను అనుమతించారు.

**నిజ నిర్ధారణ కమిటీ ఏం చెప్పిందంటే..**

అన్నారం బ్యారేజి అవుట్ ఫ్లో ప్లాట్ ఫారం తీవ్రంగా దెబ్బతిన్నది. మేడిగడ్డ ప్రోజెక్ట్ లో నాణ్యత లోపం స్పష్టంగా కనిపిస్తోంది. భారీ నష్టం వాటిల్లింది. దీనిని వెంటనే సరి చేయాల్సి ఉంది. ఎల్ అండ్ ఎన్టీ సంస్థ పనితీరు లోపభూయిష్టంగా ఉందని స్పష్టమైయింది. నాసిరకం నిర్మాణం వలన 7వ నెంబర్ ఫిల్లర్



నిట్టనిలువుగా పగుళ్లు సంభవించాయి. 8, 9 నెంబర్ ఫిల్లర్లు భూమిలోకి కుంగబటం ఆ సంస్థ పనితీరుపై చెప్పకనే చెబుతోంది. సత్వరం చేయాల్సిన పనులను కూడా సదురు కంపెనీ చేయటం లేదు. ఈ విషయాలపై నిజ నిర్ధారణ కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

**ఈ కార్యక్రమంలో..**

సీనియర్ జర్నలిస్టులు పాశం యాదగిరి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఆలిండియా వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు కే.కోటేశ్వర్ రావు, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు అనంచిన్ని వెంకటేశ్వరరావు, సోషల్ మీడియా ఫోరం కన్వీనర్ కరుణాకర్ దేశాయ్, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది నిరూప్ రెడ్డి సీనియర్ పాత్రికేయులు జే. ఉదయభాస్కర్ రెడ్డి, నామాల విశ్వేశ్వర రావు, రవికుమార్, సమ్మయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇక తగ్గేదేలే వైరా గడ్డ..రాందాస్ నాయక్ అడ్డా..!!

**- నామినేషన్ ర్యాలీలో హొరెత్తిన కార్యకర్తల నినాదం.**

**- రాందాస్ నాయక్ నామినేషన్ కి భారీగా హాజరైన జనాభా.**



జూలూరుపాడు.(వైరా)(ప్రశ్న న్యూస్) ఇక తగ్గేదేలే ఇది వైరా గడ్డ. రాందాస్ నాయక్ అడ్డా. ఇదేదో సినిమాలో ఎవరో చెప్పిన డైలాగ్



కాదు, ఇది శుక్రవారం వైరా నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాళోత్ రాందాస్ నాయక్ నామినేషన్ సందర్భంగా భారీ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ కర్యకర్తలతో హొరెత్తిన నినాదం. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వైరా నియోజకవర్గ కేంద్రంలో మూడు రంగుల జెండాలతో రెపరెపలాడాయి. ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమయింది. దీనిలోభాగంగా శుక్రవారం వైరా అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి మాళోత్ రాందాస్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు. నియోజకవర్గ నలు మూలల నుండి



నాయకులు కాంగ్రెస్, సిపిఐ టీడీపీ కార్యకర్తలు, మద్దతుదారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రారంభమైనారు ఈ కార్యక్రమంలో. మూడురంగుల జెండాలతో వీధులు నిండిపోయాయి. కాంగ్రెస్ అభ్యర్థి విజయాన్ని కోరుతూ జరిగిన ప్రదర్శనలో వేలాది మంది నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ను ఆశీర్వదించండి



జగిత్యాల(ప్రశ్న న్యూస్) సారంగాపూర్ మండలం నగునూరు లచ్చక్కపేటలో గురువారం రాత్రి కాంగ్రెస్ పార్టీ జగిత్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ఇంటింటా అమలు చేస్తామన్నారు.

కళ్యాణ లక్ష్మి లక్ష రూపాయలతో పాటు పెళ్లికూతురుకి తులం బంగారం కానుకగా అందిస్తామన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షలు మంజూరు,చేస్తామన్నారు. ఉమ్మడి రాష్ట్రం లో అమలు చేసిన తొమ్మిది రకాల నిత్యావసర వస్తువులను పునరుద్ధరిస్తామన్నారు.

500 కి సిలిండర్ అందిస్తామన్నారు.వయసుతో నిమిత్తం లేకుండా పెళ్లి అయిన ప్రతి ఆడబిడ్డకు ప్రతినెల 2500 ఇస్తామన్నారు.రేషన్ కార్డు జారి ప్రక్రియ నిరంతరంగా కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.గొల్ల కురుమలకు గొర్రెల కొనుగోలుకు లక్ష రూపాయలు నగదు గొర్రె కాపర్లకే అందిస్తామన్నారు.రైతులకు వరి ధాన్యంపై మద్దతు ధరకు అదనంగా 500 ప్రోత్సాహకం అందిస్తామన్నారు.

# బీజేపీ విజయోత్సవ యాత్రను

# తలపించిన నామినేషన్ ఘట్టం

- చిత్తారమ్మ ఆలయంలో కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేక పూజలు - కుత్బుల్లాపూర్ నలుమూలల నుండి వేలాదిగా తరలివచ్చిన ప్రజలు
- పది వేల బైక్‌లతో భారీ ర్యాలీగా బీజేపీ శ్రేణుల ప్రభంజనం - కుత్బుల్లాపూర్ ప్రజలే నా బలం, బలగం: కూన శ్రీశైలంగౌడ్
- రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేసిన కూన శ్రీశైలం గౌడ్
- ర్యాలీలో పాల్గొన్న కర్ణాటక మాజీ మంత్రి డాక్టర్ సుధాకర్, ఎమ్మెల్యే రామచంద్ర గౌడ
- షాపూర్‌నగర్ రోడ్‌షోలో భావోద్వేగంగా మాట్లాడిన కూన శ్రీశైలం గౌడ్
- ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే సేవ చేసి రుణం తీర్చుకుంటా: కేఎస్‌జీ

కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) కుత్బుల్లాపూర్‌లో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ నామినేషన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చేపట్టిన బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీ విజయోత్సవ యాత్రను తలపించింది. అశేషంగా తరలివచ్చిన ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, నాయకురాళ్లతో కలిసి శ్రీశైలంగౌడ్ ర్యాలీ ప్రారంభించగా అడుగడుగునా మహిళలు మంగళహారతులతో, అభిమానులు గజమాలలతో బ్రహ్మరథం పట్టారు. షాపూర్ నగర్ వద్ద నిర్వహించిన రోడ్‌షో లో ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలం మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ప్రజలు గత 25 సంవత్సరాలుగా నాకు అండగా ఉండి, తనను పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా, 2009లో స్వతంత్ర ఎమ్మెల్యేగా గెలిపించారని, వారి అండదండలతో, ఆశీర్వాదాలతో మరోసారి కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నానని తెలిపారు. కుత్బుల్లాపూర్ ప్రజలు లేకుంటే తాను లేనని, కుత్బుల్లాపూర్ ప్రజలే తనకు దేవుళ్ళు, వారే తన శ్వాస అని, తనకు ఎటువంటి బాస్‌లు లేరని, కుత్బుల్లాపూర్ ప్రజలే తనకు బాస్ లు, పదవులు ఉన్నా లేకున్నా ఎప్పుడూ ప్రజలకు అందుబాటులోనే ఉన్నానన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి 2014లో ఎమ్మెల్యే అయ్యాక బస్తీ నుండి గేటెడ్ కమ్యూనిటీకి మారాడు. కాంగ్రెస్ అభ్యర్థి జూబ్లీ హిల్స్ లో ఉంటాడని, తాను పదవులు ఉన్నా లేకున్నా ఎప్పుడు ప్రజలకు అందుబాటులోనే షాపూర్ నగర్ బస్తీలోనే ఉంటానని, కుత్బుల్లాపూర్ ప్రజలు తనకు ఈ సారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే ప్రజలకు సేవ చేసి రుణం తీర్చుకుంటానని కూన శ్రీశైలంగౌడ్ భావోద్వేగంగా మాట్లాడారు.



తనకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అండ ఉందని, జనసైనుకుల బలం ఉందని, జనసేనతో కొండంత బలం పెరిగిందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒకటేనని, కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే మళ్ళీ బీఆర్ఎస్ పార్టీలో చేరుతారని, సీఎం కేసీఆర్‌కు అమ్ముడుపోతారన్నారు. బీఆర్ఎస్‌ను ఓడించే దమ్మున్న పార్టీ బీజేపీ మాత్రమేనని, సీఎం కెసిఆర్‌ను ఎదుర్కొనే దమ్మున్న నాయకులు బీజేపీలోనే ఉన్నారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు చెప్పే దొంగ మాటలు నమ్మవద్దని, రెండుసార్లు గెలిపించిన బిఆర్ఎస్ అభ్యర్థి కుత్బుల్లాపూర్‌ను ఆగం చేశాడని, ఈసారి ప్రజలు ఆగం కాకుండా ఆలోచించి బీజేపీకి ఓట్లు వేసి తనను గెలిపిస్తే తానే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇండ్ల పట్టాలు ఇప్పిస్తానని హామీ




ఇచ్చారు. బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని, మీకు సేవ చేసి రుణం తీర్చుకుంటానని కూన శ్రీశైలంగౌడ్ రోడ్‌షోలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చౌడా శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్‌లు కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో బీజేపీలో చేరారు. హెచ్ఎంటీ రోడ్డులో పోలీసులు శ్రీశైలం గౌడ్ ర్యాలీని అడ్డుకోవడంతో, బిజెపి నేతలకు పోలీసులకు కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. కూన శ్రీశైలం గౌడ్‌తో పాటు మరికొందరిని అనుమతించడంతో వివాదం సద్దుమణిగింది. ఈ నామినేషన్ ర్యాలీలో కర్ణాటక మాజీ ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ సుధాకర్, కర్ణాటక చిక్బల్లాపూర్ ఎమ్మెల్యే రామచంద్ర గౌడ, బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లారెడ్డిలు పాల్గొన్నారు.

# "ఆయుర్వేధం" భారతీయ చరిత్రలో చక్కని పురాతన వైద్యవిధానం

నాచారం (ప్రశ్న5, న్యూస్) ఆయుర్వేదం భారతీయ చరిత్రలో పురాతనమైన చక్కని వైద్య విధానమని నాచారం ఈఎస్ఐ ఆస్పత్రి ఆర్ఎంఓ-1 డాక్టర్ రజ్వంత్ అన్నారు. ధన్వంతరి జయంతి, జాతీయ ఆయుర్వేధ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాచారం ఈఎస్ఐ ఆస్పత్రి ఆయుర్వేద విభాగం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గోన్న ఆయన మాట్లాడారు. ఆర్ఎంఓ-2 డాక్టర్ స్వేత మాట్లాడుతూ ఆయుర్వేద చికిత్స సమగ్ర విధానం 21వ శతాబ్దంలో కూడా ప్రబలంగా ఉందని అన్నారు. ఆయుర్వేద విభాగం సీనియర్ వైద్యాధికారి డాక్టర్ రాజరాజేశ్వరి మాట్లాడుతూ ఆయుర్వేద చికిత్సా విధానంలో శరీరం, మనస్సు ఆత్మల మధ్య సమతుల్యతను కాపాడుకోవడం ద్వారా వ్యాధుల నివారణ సులువవుతుందని తెలిపారు. ఆయుర్వేద చికిత్స ఐదు అంశాలు, దోషాలను సమతుల్యం చేయడంలో ప్రభావం చూపుతుందని, ఈ పురాతన చికిత్సా విధానాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేసేందుకు, కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ జాతీయ ఆయుర్వేద దినోత్సవంగా ప్రారంభించిందని తెలిపారు. ఈఎస్ఐ ఆస్పత్రి ఆయుర్వేద విభాగం పార్మసిస్ట్ వేణుకుమార్ మాట్లాడుతూఆయుర్వేద ఔషధాలు మానవ శరీరాన్ని వ్యాధులు, శారీరక నొప్పి నుండి మానవ శరీరాన్ని రక్షించడంలో సహాయపడతాయని తెలిపారు. ఆయుర్వేదం మానసిక, భావోద్వేగ, శారీరక, ఆధ్యాత్మిక, సంపూర్ణ శ్రేయస్సును ప్రోత్సహిస్తుందని, ప్రస్తుత పరిస్థితులలో ప్రజల శ్రేయస్సు కోసం సహజ నివారణల రసాయన రహిత ఆయుర్వేద ఉత్పత్తులకు ఎంతో ప్రాధాన్యత పెరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా భారతదేశంలో సాంప్రదాయ వైద్య వ్యవస్థను గౌరవిస్తుందని తెలిపారు.కేంద్ర ఆయుష్ లేదా ఆయుర్వేదం, యోగా నేచురోపతి, యునాని, సిద్ధ హోమియోపతి మంత్రిత్వ శాఖ ధన్వంతరి జయంతిని 2016లో ఆయుర్వేద దినంగా పాటించిందని తెలిపారు. ఈ నేపద్యంలోనే ఆయుర్వేద ఔషధ వ్యవస్థను గౌరవించాలని ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేయాలని యోచిస్తోందని, ఆయుర్వేధం యొక్క ప్రాధాన్యతను వేణుకుమార్ చక్కగా వివరించారు.



## ధన్వంతరి జయంతి

ధన్వంతరి జయంతి అశ్వినీ మాసంలో 13 వ చాంద్రమానం రోజున ధన్వంతరి జన్మదినాన్ని జరుపుకుంటారు. ధన్వంతరి భగవానుడు ఆయుర్వేద ఔషధం యొక్క దేవుడు, అతను తన చేతిలో అమృత కలశం, ఆయుర్వేద గ్రంథంతో ఉద్భవించాడు. మన పురాణాలు వేదాలు ధన్వంతరిని దేవతల వైద్యుడిగా వర్ణించాయి. ఈ కార్యక్రమంలో టీజిడిఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, ఈఎస్ఐ ఆస్పత్రి హోమియో విభాగం సీనియర్ వైద్యాధికారి డాక్టర్. జ్యోతిర్మై, ఆస్పత్రి సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

# బండారి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

## బి ఎల్ ఆర్ కి బ్రహ్మరథం పట్టిన ఉప్పల్ డివిజన్ ప్రజలు



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) ఉప్పల్ నియోజకవర్గంలో గత నెల రోజులుగా కంటిమీద కునుకు లేకుండా, గెలుపే లక్ష్యంగా, అన్ని డివిజన్లలో భారీ ఎత్తున ప్రచారం చేస్తూ, ప్రజల మద్దతు కూడగట్టుకుంటూ, మెరుపు వేగంతో దూసుకుపోతున్న బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ప్రచారంలో



భాగంగా ఉప్పల్ డివిజన్, సరస్వతీ నగర్, రాజు నగర్, సూర్యనగర్, లక్ష్మారెడ్డి కాలనీ, హనుమసాయి కాలనీ, విజయపురి కాలనీల ప్రజలందరినీ ఆత్మీయంగా కలుస్తూ, వారి సమస్యలు తెలుసుకుంటూ, వాటికి తగిన హామీలిస్తూ, మేనిఫెస్టోను వివరిస్తూ, చిరు వ్యాపారుల్ని కలుస్తూ, ఇస్త్రీ చేస్తూ, పండ్లమ్ముతు వినూత్నంగా ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో ఉప్పల్ డివిజన్ ప్రజలుబండారి లక్ష్మారెడ్డి పై దారిపొడవునా గులాబీ పూలు జల్లుతూ, పూలదండలు వేస్తూ, శాలువాలతో సత్కరిస్తూ, మహిళలు మంగళ హారతులిస్తూ, కేటీఆర్, బిఎల్ఆర్, ప్లకార్డుల



ప్రదర్శనలతో ఘనంగా స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసమే ప్రకటించిన అమలుకాని ఆరు హామీలను తెలంగాణ ప్రజలు నమ్మరంటూ, సంక్షేమ పథకాలతో పేద ప్రజలకు కొండంత అండగా నిలిచిన కేసీఆర్ ని మూడవసారి ముఖ్యమంత్రిని చేస్తామని, ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటు వేసి బండారి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని ఉప్పల్ డివిజన్ ప్రజలు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లోనే మైనారిటీలకు పెద్దపీఠం

## : బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్

(ప్రశ్న న్యూస్) చిల్కానగర్ డివిజన్లోని పలు మజీద్ లలో ప్రత్యేక నమాజ్ లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి. చిల్కానగర్ డివిజన్లోని మజీద్ ఏ అక్సా మరియు మజీదే నూర్ మజీదులలో ప్రత్యేక నమాజులో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి,చిల్కానగర్ డివిజన్లోని పలు మసీదుల్లో ప్రత్యేక నమాజులో పాల్గొని తనను ఆశీర్వదించాలని నవంబర్ 30 తారీకు జరిగే ఎన్నికల్లో పాల్గొని కారు గుర్తు పై ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రతి ముస్లిం సోదరుని కలిసి ఓటు అభ్యర్థన చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల గురించి పెద్ద పీఠం వేసిందని ఈసారి కెసిఆర్ తనను అభ్యర్థిగా ప్రకటించి మీ ముందుకు పంపించారని, ప్రతి ఒక్కరూ తన అభ్యర్థత్వాన్ని బలపరిచి కారు గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని,చిలికానగర్ డివిజన్ కి సంబంధించి కబ్రిస్తాన్ కొరకు స్థల సేకరణ కు హామీ ఇస్తున్నానని, అదేవిధంగా ఈదుగా కొరకు స్థలము మరియు షెడ్డు నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున వారికి శాలువాతో సత్కరించి గుల్పోషి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మజీదే అక్సా మరియు మజీద్ ఏ నూర్ అధ్యక్షులు యూసుఫ్ బాయ్, హనీ భాయ్, ఎలక్షన్ ఇంచార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్, ఉప్పల్ నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షులు బదురుద్దీన్,మజీద్



కమిటీ సభ్యులు హనీఫ్, షఫీ, గౌస్,అల్తాఫ్,ఇస్రాద్ ఖాన్,బాబా తాహెర్,మరియు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

## -ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ ఎస్ ఇంచార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి



కాప్రా(ప్రశ్నన్యూస్) ఉప్పల్ నియోజకవర్గం చర్లపల్లి డివిజన్ సిరి గార్డెన్ లో ఏర్పాటు చేసిన బూత్ కమిటీ సభ్యుల శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి ఉప్పల్ బిఆర్ఎస్అభ్యర్థి బండారి లక్ష్మా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రావుల శ్రీధర్ రెడ్డి క్లస్టర్ ఇంఛార్జిలకు, బూత్ స్థాయిలో పనిచేయనున్న కార్యకర్తలకు,ఎలాంటి ప్రణాళికతో ప్రతీ ఇంటికి బిఆర్ ఎస్ మానిఫెస్టో చేర్చాలి, గత పదేళ్ళలో కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఏ విధంగా అవగాహన కల్పించాలి, సమన్వయంతో పని చేసి బూత్ స్థాయిలో అత్యధిక మెజారిటీ సాధించాలి అనే అంశాల మీద సుదీర్ఘ చర్చ కొనసాగించారు. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయితేనే రాబోయే ఐదేళ్లలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అనే అంశాన్ని ఓటర్లకు బలంగా చేరేలా వివరించాలని భూత్ కమిటీ సభ్యులకు సూచించారు. రేపటి నుండి భారీ ఎత్తున ప్రచారం చేసి ఉప్పల్ నియోజకవర్గంలో బండారి లక్ష్మారెడ్డినిఅత్యంత భారీ మెజారిటీతో గెలిపించే బాధ్యత బూత్ కమిటీ సభ్యులదే కాబట్టి సమన్వయంతో పనిచేయాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, డివిజన్ అధ్యక్షులు గిరి బాబు, మాజీ కార్పొరేటర్ దన్ పాల్ రెడ్డి, మహేష్ గౌడ్, నాగిల్ల బాల్ రెడ్డి సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బండారి లక్ష్మారెడ్డి కే మా మద్దతు

# ఉప్పల్ నాయి బ్రాహ్మణుల ఏకగ్రీవ తీర్మానం



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కే మా మద్దతు ని ఏకగ్రీవ తీర్మానం చేసిన ఉప్పల్ చిలుకానగర్‌కు చెందిన నాయిబ్రాహ్మణులు ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఉప్పల్‌లో బిఆర్ఎస్ నాయకులు పూదూరి జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బండారి లక్ష్మారెడ్డి ని నాయి బ్రాహ్మణులు కలిశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక తమకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నదని నాయిబ్రాహ్మణులు తెలిపారు. ఆపద ఉందంటే ఆదుకునే వ్యక్తిత్వం ఉన్న బండారి లక్ష్మారెడ్డికి పూర్తి స్థాయిలో మద్దతు ఇస్తామని, ఆయన గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ మేరకు లక్ష్మారెడ్డికి మద్దతు ఇస్తూ వారు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తనకు ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చిన నాయిబ్రాహ్మణులకు ఎప్పటికీ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# బూత్ కమిటీ సభ్యులతో సమావేశమైన ఉప్పల్ నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి

## ప్రభుత్వ పథకాలను పదే పదే ప్రజలకు వివరించాలని కోరిన నాయకులు



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) ఉప్పల్ అసెంబ్లీ ఎన్నికల బూత్ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రతి గడపకి తీసుకెళ్లి వారి అమూల్యమైన ఓటు ను అభ్యర్థించాలని,ఉప్పల్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం రామంతపూర్ కినార గ్రాండ్ హోటల్ లో బూత్ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, దిశానిర్దేశం చేయడం జరిగింది. ఎన్నికల సమయం అయ్యేవరకు ప్రతి ఇంటికి రెండు మూడు పర్యాయాలు బూత్ కమిటీ సభ్యులు తిరగాలని అన్నారు. అలాగే బిఆర్ఎస్ మానిఫెస్టో ను పదే పదే ప్రజలకు వివరించి, రాబోయే రోజుల్లో మరింత సంక్షేమం ప్రజలకు అందించాలనే తపనతో మనమంతా పనిచేయాలని కోరారు.

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే ముచ్చటగా మూడోసారి రాష్ట్రం లో కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అలాగే బండారి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత మనందరిది అని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గంధం నాగేష్, పసుల ప్రభాకర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు ముస్తాక్, బాబు యాదవ్, ముఖ్య నాయకులు, ప్రధాన కార్యదర్శిలు, కార్యదర్శులు లతో పాటు బూత్ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దానంలోనే కాదు దాతృత్వంలోనూ నాగ'ఇంద్రుడే'

- మరోసారి ఖైరతాబాద్ బీఆర్ఎస్ బరిలో దానం నాగేందర్ - ప్రజల్లోకి చొచ్చుకెళ్తున్న బస్తీకా ఎమ్మెల్యే - అన్ని వర్గాల ప్రజల్లో దానంకు ఆదరణ

(ఆర్ కె -ప్రశ్న న్యూస్ బ్యూరో)



ఖైరతాబాద్ నియోజకవర్గం అంటే దానం నాగేందర్. దానం నాగేందర్ అంటే ఖైరతాబాద్. ఒకప్పుడు ఆసిఫ్ నగర్ ఎమ్మెల్యేగా పనిచేసిన దానం, మరోసారి ఖైరతాబాద్ బరిలో దిగనున్నారు. అన్నా అని అంటే లేదుపో, కాదుపో అని అనకుండా అందరికీ ఇచ్చి ఆదుకునేవాడిగా నియోజవర్గంలో పేరు తెచ్చుకున్నారు. దానంలోనూ మేటిగా పేరుగాంచారు.

### గ్రేటర్ హైదరాబాద్ లో కీలక నాయకుడు..

హైదరాబాద్ రాజకీయాల్లో దానం నాగేందర్ ది ప్రత్యేక స్థానం. సిటీ రాజకీయాల్లో స్టార్ నేతగా పేరు తెచ్చుకున్నారు. మహానగరంలో చురుకైన రాజకీయ నాయకుల్లో దానం నాగేందర్ ఒకరు.

### హ్యాట్రిక్ ఎమ్మెల్యే దానమే..

కొద్దికాలం టీడీపీలోకి కొనసాగి ఆసిఫ్‌నగర్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2004లో ఆయన ఎమ్మెల్యే గా రాజీనామా చేశారు. ఆసిఫ్‌నగర్ స్థానం నుంచి 1994, 1999, 2004లో వరుసగా హ్యాట్రక్ ఎమ్మెల్యేగా గెలిపొందారు. ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ లో చేరారు.



### వైఎస్సాఆర్ తో ప్రత్యేక అనుంబంధం..

2009 ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. 2014 ఎన్నికల్లో మాత్రం అనూహ్యంగా ఓటమి పాలయ్యారు. మరోవైపు ఆయనకు కాంగ్రెస్ పార్టీతో 30 ఏళ్ల పాటు సుదీర్ఘ అనుబంధం ఉంది. అందులోనూ అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డితో ప్రత్యేక అనుబంధం ఉంది. దానం సమర్థతను గుర్తించిన వైఎస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా కేబినెట్ లోకి తీసుకున్నారు. 2009లో వైఎస్సార్ ప్రభుత్వంలో ఆయన కార్మిక, ఉద్యోగ కల్పన, శిక్షణ, ఫ్యాక్టరీలు, పారిశ్రామిక శిక్షణా సంస్థలు, ఆరోగ్య శాఖ మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు.

### కేసీఆర్ నాయకత్వంలో దానం..

మరోవైపు తెలంగాణ ముందస్తు అసెంబ్లీ ఎన్నికల్లో 2018 ఎన్నికల్లో దానం టీఆర్ఎస్ ఖైరాతాబాద్ ఎమ్మెల్యేగా పోటీ చేశారు. భారీ మెజారిటీతో గెలుపొందారు. ఇప్పుడు అదే ఉత్సాహంతో మరోసారి 2023 ఎన్నికల్లో భాగంగా పోటీ చేయనున్నారు.

### దానం సంక్షేమం, అభివృద్ధి..

ఖైరతాబాద్ నియోజకవర్గంలో క్లాస్, మాస్ అన్న తేడా లేకుండా అందరికీ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి అందించాలన్న కేసీఆర్ ఆలోచనలను దానం ఆచరిస్తుంటారు. గతంలోనూ దానం ఇదే ఫార్ములాలో వెళ్లినట్లు నియోజకవర్గ ప్రజలు చెబుతుంటారు. పేదలకు రేషన్, కష్టాల్లో ఆసరగా, రోడ్లు, విద్య, వైద్యం, డ్రైనేజీ నిర్వహణ, అన్నింటిపైనా దానం ఫోకస్ పెడతారని బస్తీ వాసుల్లో టాక్ ఉంది.

### దానం రాజకీయం..

1994లో ఆసిఫ్‌నగర్ లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఎంబీటీ అభ్యర్థి ఎండీ. విజారత్ రసూల్ పై 1966 ఓట్ల తేడాతో గెలిచారు. 1999 ఏడాదిలో రెండోసారి ఆసిఫ్‌నగర్ స్థానంలో విజయం సాధించారు. ఈసారి ఏఐఎంఐఎం పార్టీ అభ్యర్థి విజారత్ రసూల్ పై 20,720 ఓట్ల తేడాతో గెలిచారు. 2004 ఆసిఫ్‌నగర్ నుంచి టీడీపీ బరిలో నిలిచి 2774 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2009 ఖైరతాబాద్ నుంచి కాంగ్రెస్ పక్షాన 13,848 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు2009 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ ప్రభుత్వంలో కార్మిక, ఆరోగ్య శాఖ, పారిశ్రామిక శిక్షణా సంస్థల మంత్రిగా పని చేశారు. 2014లో బీజేపీ అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డి చేతిలో 20,846 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు.
2018 కాంగ్రెస్ ను వీడి ఖైరతాబాద్ నుంచే టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి 28,402 ఓట్ల తేడాతో గెలిచారు.

### మరోసారి దానమే..

ఎప్పుడు పిలిచినా వచ్చేస్తారని, ప్రజల్లోనే ఉంటారని ఖైరతాబాద్ వాసులు అంటుంటారు. మరోసారి ఖైరతాబాద్ లో దానంనే గెలిపించేందుకు కదులుతున్నామని బస్తీ వాసులు ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

## సెల్ ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు

**జగిత్యాల** ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు సెల్ ఫోన్ ద్వారా తెలియజేయ వచ్చని సాధారణ పరిశీలకులు హెచ్. బసవ రాజేంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, ధర్మపురి శాసన సభ నియోజకవర్గం లోని ప్రజలు ఎన్నికలకు సంబంధించి ఏమైనా ఫిర్యాదు చేయదలచినట్లయితే తన సెల్ నెంబర్ 77801 39582 కు తెలియజేయ వచ్చనని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## మైనారిటీలకోసం ఎన్నో సంక్షేమ పథకాలు

**హైదరాబాద్** మైనార్టీల కోసం సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈద్గాలలో ముస్లిమ్ మైనార్టీలను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని లక్ష్మారెడ్డి కోరారు. మైనార్టీల కోసం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. అందరూ మరొకసారి అభివృద్ధికి పట్టం కడుతూ బి.ఆర్.ఎస్. కి ఓటు వేసి ఉప్పల్ లో మరొకసారి గులాబీ జెండా ఎగురవేయాలని, కేసీఆర్ ను మూడవసారి ముఖ్యమంత్రిని చేయాలని బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తెలిపారు.

## ఎస్బీఐ ముందు మాజీ ఎంపి నిరసన

**గూడూరు** గూడూరు పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ప్రధాన కార్యాలయం వద్ద తిరుపతి మాజీ ఎంపీ చింతామోహన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు . కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు మాజీ ఎంపీ చింతా మోహన్ మాట్లాడుతూ బిజెపి పార్టీ అవినీతిమయం అయిపోయిందని ముదుపుల ద్వారా వచ్చిన 14 వేల కోట్ల రూపాయలు స్టేట్ బ్యాంకులో దాచి ఉంచిందని వీటికి సరైన లెక్కలు తెలియజేయాలని డిమాండ్ చేశారు . గూడూరు డివిజన్ అభివృద్ధి చెందాలంటే దుగరాజ పట్టణం పోర్టు ఎంతో ముఖ్యమైందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మొదటి సంతకం పోర్టు నిర్మాణానికి చేయిస్తామని తెలిపారు . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు పంట శ్రీనివాసులు రెడ్డి,నాయకులు పూల చంద్రశేఖర్ ,తదితరులు పాల్గొన్నారు .

## మాదిగల విశ్వరూప మహా సభకు లక్షలాదిగా తరలిరండి

**గోనెగండ్ల** ఈనెల 11 న శనివారం మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించ తలపెట్టిన "మాదిగల విశ్వరూప మహాసభకు" మాదిగలు, ఉప కులాలు లక్షలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని మాది రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) జిల్లా ఉపాధ్యక్షులు గంజహల్లి పసేద్దుల మహాదేవ్ మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం గోనెగండ్ల మండలంలో.. గోనెగండ్ల ఎస్సీ కాలనీ, బైలిప్పుల, అగ్రహారం, ఎనకండ్ల, ఐరన్ బండ వివిధ గ్రామాలలో విస్తృతంగా పర్యటించి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో మాదిగ పేటల్లో మాదిగల విశ్వరూప మహాసభ కరపత్రంలను విడుదల చేశారు. పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ భారీ బహిరంగ సభకు మన భారత ప్రధాని గౌరవనీయులు నరేంద్ర మోడీ గారు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సాధించుకునే సమయం ఆసన్నమైందని మాదిగల ఐక్యతను ప్రదర్శిస్తూ ఉద్యోగులు, యువకులు మహిళలు పెద్ద ఎత్తున చలో హైదరాబాద్ కు తరలిరావాలని కోరారు. ఇంటికో మనిషి.. ఊరికో వాహనం తో పెద్ద ఎత్తున బయలుదేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గోనెగండ్ల మద్దిలేటి, నాగరాజు, మారెప్ప, మునిస్వామి, బైలుపుల గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు రంగన్న, బాలు, అగ్రహారం గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు దుగ్గెన్న, రంగన్న, వీరేష్, యనకండ్ల గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు తిరుపాలు,యోహాను, ఐరన్ బండ గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు చంద్ర,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా ధ్వజారోహణం



**తిరుపతి** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు శుక్రవారం ఉదయం శాస్త్రోక్తంగా ధ్వజారోహణం నిర్వహించారు.ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవ, అభిషేకం జరిపారు. అనంతరం నాలుగుమాడ వీధుల్లో తిరుచ్చి ఉత్సవం జరిపి, ధ్వజ స్థంభ తిరుమంజనం నిర్వహించి బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ గరుత్మంతుని చిత్రం ఉన్న ధ్వజ పటాన్ని ఆరోహణం చేశారు. టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి దంపతులు, జేఈవో సదా భార్గవి, జేఈవో వీరబ్రహ్మం దంపతులు, డిప్యూటీ ఈవో గోవింద రాజన్, విజివో బాలిరెడ్డి, ఉద్యాన విభాగం డైరెక్టర్ శ్రీనివాసులు,పాంచరాత్ర ఆగమ సలహాదారు శ్రీనివాసా చార్యులు, కంకణ భట్టార్ మణికంఠ స్వామి, అర్చకులు బాబు స్వామి, వేంపల్లి శ్రీను స్వామి పాల్గొన్నారు. అనంతరం ఈవో ఎవి ధర్మారెడ్డి జేఈవో లతో కలసి శుక్రవారపు తోటలో ఉద్యాన విభాగం ఏర్పాటు చేసిన పుష్పప్రదర్శన, శిల్పకళా శాల ఏర్పాటు చేసిన శిల్పకళా ప్రదర్శన, తిరుమల –తిరుపతి స్పిరుచువల్ సొసైటీ ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన శాలను ప్రారంభించారు.

### ప్రతి భక్తుడికి దర్శనం కల్పిస్తాం

ఈ సందర్భంగా ఈవో ఎవి ధర్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ, శుక్రవారం ధ్వజారోహణం తో అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయని చెప్పారు. మాడ వీధుల్లో ఉండే ప్రతి భక్తుడికి వాహన సేవ దర్శనం కల్పిస్తామన్నారు.
బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులందరికీ మూల మూర్తి దర్శనం చేయించేలా చర్యలు తీసుకున్నామన్నారు. బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన గజ వాహన సేవ, పంచమి తీర్థం కు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారని, ఇందుకు అవసరమైన భద్రత, ఇతర ఏర్పాట్లకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. శుక్రవారపు తోటలో ఏర్పాటు చేసిన పుష్పప్రదర్శన బాగా ఉందని, బ్రహ్మోత్సవాలకు తరలి వచ్చే భక్తులతో పాటు స్థానికులు కూడా సందర్శించాలని ఈవో కోరారు. ఈ సందర్భంగా చెన్నై కు చెందిన హిందూ మహాసభ ట్రస్ట్ చైర్మన్ శ్రీ డి ఎల్ వసంత కుమార్ తదితరులు అమ్మవారికి ఆరు గొడుగులను కానుకగా అందించారు. ఇదిలా ఉండగా రాత్రి 7నుండి 9 గంటల వరకు శ్రీ పద్మావతి అమ్మవారు చిన్న శేష వాహనంపై నాలుగు మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇస్తారు.

## శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారికి వైభవంగా పవిత్ర సమర్పణ



**తిరుపతి** శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో రెండో రోజైన శుక్రవారం పవిత్రోత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి పవిత్ర సమర్పణ చేశారు. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, మూలవర్లకు అభిషేకం, తోమాల సేవ ,కొలువు, పంచాంగశ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవర్లను కల్యాణమండపంలోని యాగశాలకు వేంచేపు చేశారు. ఇందులో భాగంగా పుణ్యాహవచనం, పంచగవ్యారాధన, రక్షాబంధనం, అన్నప్రానాయానం నిర్వహించారు. ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం మధ్యాహ్నం 12 నుండి 1 గంట వరకు ఆలయంలోని మూలవర్లకు, ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ చేశారు. సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు స్వామి, అమ్మవార్లు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించనున్నారు. రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు యాగశాల వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన 200 మంది బీఆర్ఎస్ నాయకులు

– కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జీవన్ రెడ్డి

**జగిత్యాల** కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు తెలంగాణలోని ప్రతి ఇంటికి అందేలా ఉన్న కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోకు ఆకర్షితులై బీఆర్ఎస్ 200 మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బారాస పార్టీ ప్రజా, ఉద్యోగ వ్యతిరేక పాలనకు విసిగి పోయామని నాయకులు చెప్పారు. శుక్రవారం జగిత్యాల ఇందిరాభవన్ పెగడపల్లి మండలం నార్సింహునిపెట గ్రామానికి చెందిన బారాస నాయకులు ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి సమక్షంలో మాజీ ప్రజాప్రతినిధులతో పాటు పెద్ద ఎత్తున నాయకులు ,యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా జీవన్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెసు అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని జీవన్ రెడ్డి వారికి సూచించారు. కాంగ్రెస్ పార్టీలో చేరినవారిలో మాజీ సర్పంచులు కొత్త లచ్చయ్య, ఎడవెల్లి లక్ష్మారెడ్డి, ఎడవెల్లి అరుణ, మాజీ ఉప సర్పంచ్ గుంటుకు లింగయ్య, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ నలువాల మల్లారెడ్డి, వార్డు సభ్యులుకొల కమల లచ్చయ్య, చంద్రారెడ్డి, కొత్త మధుకర్, సంజీవ్,కొండాల్ రెడ్డి,రాజిరెడ్డి, హన్మాండ్లు, వీరారెడ్డి,ప్రభాకర్, బుచ్చయ్య, జీవన్ రెడ్డి, వినోద్, తిరుపతి రెడ్డి, మహేష్, సురేష్, రాకేష్, రవి, నారాయణ, రాజయ్య, పాపిరెడ్డి తదితరులు చేరగా బతికేపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి, మాజీ సర్పంచులు ప్రభాకర్ రెడ్డి,మల్లారెడ్డి , రాములు గౌడ్, శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

## జగదీష్ రెడ్డిని గెలిపించి కాంగ్రెస్‌ను ఓడించేందుకే తనకు టిక్కెట్ ఇవ్వలేదు

– కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడ్డ పటేల్ రమేష్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**సూర్యాపేట :** కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడ్డ పటేల్ రమేష్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. జగదీష్ రెడ్డిని గెలిపించి కాంగ్రెస్‌ను ఓడించేందుకే తనకు టిక్కెట్ ఇవ్వలేదని అభిప్రాయపడ్డారు. సూర్యాపేటలో గెలిచేది రమేష్ రెడ్డి అని చిన్న పిల్లల్ని అడిగినా చెబుతారని, సర్వేల్లో కూడా ఇదే తేలిందని అన్నారు. కార్యకర్తల అభీష్టం మేరకు ఈరోజు ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తానని ఆయన ప్రకటించారు. 2018 ఎన్నికల్లో జరిగిందే మళ్లీ రీపీట్ అయ్యిందని, కొందరు జిల్లా సీనియర్ నేతల వైఖరి కారణంగా టిక్కెట్ చేజారిందని ఆయన వాపోయారు. ఇన్నాళ్లు పార్టీని కాపాడుకున్నా ఫలితం దక్కలేదని అన్నారు. అంతకుముందు సూర్యాపేట కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదరరెడ్డిని ఖరారు చేస్తూ పార్టీ గురువారం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. దీంతో టికెట్ ఆశించి భంగపడిన పటేల్ రమేష్ రెడ్డి పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఆయన అనుచరులు హైదరాబాద్ విజయవాడ రహదారిపై జనగాం క్రాస్ రోడ్డు వద్ద రాస్తారోకో చేయడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది.ఆందోళన చేసిన కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి పీఎస్‌కు తరలించారు. వరుసగా రెండోసారి టిక్కెట్ ఆశించి భంగపడడంతో రమేష్ రెడ్డి ఇంట్లో విషాదం నెలకొంది. విషయం తెలుసుకున్న ఆయన సతీమణి లావణ్య రెడ్డి భోరున విలపించారు. పార్టీ కోసం రాత్రీ పగలు కష్టపడితే పార్టీ ఇచ్చే ప్రతిఫలం ఇదేనా? అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న కార్యకర్తలు, ఆయన అభిమానులు, కుటుంబసభ్యులు రమేష్ రెడ్డి ఇంటికి చేరుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

## వేములవాడ బిజెపి అభ్యర్థి విషయంలో బిగ్ ట్విస్ట్

– వేములవాడ బిజెపి అభ్యర్థిగా చెన్నమనేని వికాస్ రావు

**వేములవాడ** వేములవాడ బీజేపీ అభ్యర్ది చివరి నిమిషంలో మారారు. ముందుగా ప్రకటించిన తుల ఉమ కు బదులు బిజెపి అభ్యర్థిగా చెన్నమనేని వికాస్ రావు ను ఖరారు చేసారు. శుక్రవారం నాడుఅయన నామినేషన్దాఖలు చేసారు. మాజీ మహారాష్ట్ర గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్రావు కుమారుడు వికాస్ రావు. చెన్నమనేని వికాస్ రావు పేరిట బిజెపి బీఫామ్ ను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి బిజెపి నాయకులు అందచేసారు. అభ్యర్ది మార్పుపై తుల ఉమ స్పందించారు. బీసీ ప్రజల తరుపున నిత్యం పోరాడే మనిషిని నేను. ఎన్నికలకోసం యూఎస్ నుంచి వచ్చిన వెలమ దొర వికాస్ రావు. ఇతను మాజి కేంద్ర మంత్రి మాజి గవర్నర్ విద్యాసాగర్ కుమారుడు. చివరికి వారసత్వమే గెలిచింది. కమలం ఓడింది వాడిందని అన్నారు

## అన్న ప్రసాద వితరణకు దాతలు విరాళం

**శ్రీశైలం** పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారి శ్రీశైల దేవస్థానంలో నిర్వహిస్తున్న అన్నదాన ప్రసాద వితరణకు విరాళముగా దాతలు ఆనంద్ బాబు బాపట్ల, 1.00.500రు విరాళాన్ని అందజేశారు.
ఈ మొత్తము సహాయ కార్య నిర్వహణ అధికారి ఎం పనింద్ర ప్రసాద్ కు పర్యవేక్షకులు టి హిమబిందుకు అందజేయడం జరిగింది ఆ తర్వాత వారికి దర్శనం అనంతరం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారి లడ్డు ప్రసాదాలను భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారి జ్ఞాపికను దాతలకు అందజేయడం జరిగింది

# ఎంత నమ్మినం బ్రో

ఊహించిన ట్విస్ట్ ఇచ్చింది. ఇక కాంగ్రెస్ పార్టీ కూడా పటాన్ చెరు, నారాయణ్ ఖేడ్ అభ్యర్థులను లాస్ట్‌లో మార్చేసింది. జాబితాలో పటాన్ చెరు అభ్యర్థిగా నీలం మధును ప్రకటించినా చివరికి బీ ఫాం ఇచ్చి కాటా శ్రీనివాస్‌ను బరిలోకి దింపింది కాంగ్రెస్. ఇక నారాయణఖేడ్ నుంచి సురేష్ షెట్కర్ పేరు ప్రకటించగా అనూహ్యంగా సంజీవ రెడ్డి నామినేషన్ వేశారు.ఇక రెండు పార్టీల కంటే ఎక్కువ అభ్యర్థులను మార్చి బీజేపీ తన అభ్యర్థులకు ఊహించని ట్విస్టులు ఇచ్చింది. చివరి జాబితాలో ముగ్గురు అభ్యర్థులను మార్చిన కమలం పార్టీ లిస్ట్ విడుదల చేశాక కూడా ఓ అభ్యర్థిని మార్చేసింది. బెల్లంపల్లి నుంచి అమరాజుల శ్రీదేవి పేరు ప్రకటించగా చివరికి ఎమాజీని బరిలో దింపింది. చాంద్రాయణగుట్ట నుంచి సత్యనారాయణ పేరు ప్రకటించగా మహేందర్‌తో నామినేషన్ వేయించారు. వనపర్తి నుంచి అశ్వత్థామరెడ్డి పేరు ప్రకటించగా లాస్ట్‌లో అనుజ్ఞరెడ్డికి అవకాశం ఇచ్చింది. ఇవే కాకుండా వేములవాడ అభ్యర్థిని కూడా మార్చేసింది. ముందుగా ప్రకటించిన తుల ఉమకు కాకుండా వికాస్ రావుకు బీ ఫాం ఇచ్చి ఊహించని ట్విస్ట్ ఇచ్చింది. మరోవైపు సంగారెడ్డి అభ్యర్థిగా రాజేశ్వర్ రావు దేశ్ పాండేను ప్రటించి చివరికి పులిమామిడి రాజుకు బీ ఫాం ఇచ్చారు. దీంతో పాండే రెబల్‌గా నామినేషన్ వేశారు. ఈ పార్టీలే కాకుండా కేవలం 9 స్థానాల నుంచే పోటీకి దిగుతున్న ఎంఐఎం కూడా రాజేంద్రనగర్ అభ్యర్థిగా ప్రకటించిన రవి యాదవ్ స్థానంలో స్వామి యాదవ్‌ను బరిలోకి దించింది. అయితే పార్టీ నాయకత్వాలు ప్రకటించిన అభ్యర్థుల జాబితాల్లో తమ పేర్లను ప్రకటించగా టికెట్ కన్ఫార్మ్ అయ్యిందన్న నమ్మకంతో ప్రచారం మొదలుపెట్టేశారు. ప్రత్యేక ప్రచార రథాలు తయారు చేయించుకుని మరీ క్షేత్రస్థాయిలో క్యాపెయినింగ్ ప్రారంభించారు. ఇంకొందరు నేతలైతే ఎంతో ఖర్చు పెట్టి మరీ తమ పేర్లతో ప్రత్యేక ప్రచార పాటలు కూడా కంపోజ్ చేపించుకున్నారు. కళాకారులతో కాంట్రాక్టు మాట్లాడుకున్నారు. ఇంకొందరైతే గ్రామస్థాయిలో కొంత మేర ప్రచారం కూడా పూర్తి చేశారు. కాగా చివరికి పార్టీ నాయకత్వాలు ఊహించని ట్విస్ట్‌లు ఇవ్వటంతో ఊసురుమన్నారు. కొందరు నేతలు కన్నీళ్లు పెట్టుకుంటే మరి కొందరు నేతలు రెబల్స్‌గా పోటీ చేస్తున్నారు. ఇంకొదరు వేరే పార్టీల్లో చేరి తమ భవిష్యత్తు చూసుకుంటున్నారు. టికెట్లు ఆశించి భంగపడ్డ నాయకులతో ఆయా పార్టీలకు నష్టమెంతా లాభమెంతో, మరి ఎన్నికల నాటికి పరిస్థితి ఏ విధంగా మారనుందో వేచిచూడాల్సిందే

# ఢిల్లీలో సరిబేసి నిబంధనకు బ్రేక్

ఇంకా ప్రమాదకరంగానే ఉంది. కానీ వర్షం పడడం వల్ల కొంత వరకూ వాతావరణ పరిస్థితులు మెరుగు పడ్డాయి. గాలి నాణ్యత కొలమానం 300 కన్నా తక్కువగా నమోదైంది. ఇప్పటి వరకూ ఇది 450పైగానే ఉంది. కాలుష్యాన్ని కట్టడి చేసేందుకు నవంబర్ 13–20 వరకూ సరిబేసి విధానం అమలు చేయాలని అనుకున్నాం. కానీ ఇప్పుడు ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నామని పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ తెలిపారు.ఇన్నాళ్లూ కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరైన దేశ రాజధానికి కాస్త ఊరట లభించింది. ఉన్నట్టుండి వర్షం కురవడం వల్ల గాలి నాణ్యత కొంత వరకూ మెరుగు పడింది. గాలి నాణ్యత ఇంకా ఎక్కువ కేటగిరీలోనే ఉన్నప్పటికీ మునుపటితో పోల్చుకుంటే ఉపశమనం దొరికింది. ఈ ఉదయం (నవంబర్ 10) 6 గంటల సమయానికి గాలి నాణ్యత అలాగే ఉందని, భారీ మార్పు ఏమీ కనిపించలేదనిసెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు డేటా వెల్లడించింది. అశోక్ విహార్‌లో 462, ఆర్‌కే పురంలో 461గా గాలి నాణ్యత నమోదైంది. అయితే కొన్ని ప్రాంతాల్లో మాత్రం వర్షం కారణంగా గాలి నాణ్యత పెరిగిందని అధికారులు వెల్లడించారు. నోయిడాలో మాత్రం ఈ వర్ష ప్రభావం కనిపించడం లేదు. అక్కడి ఎయిర్ క్వాలిటీ ఇంకా ప్రమాదకరంగానే ఉంది. ఫరియాబాద్, గుడ్‌గావ్, ఘజియాబాద్‌లోనూ ఇదే పరిస్థితి. ఏదేమైనా ఇలా రెండు మూడు రోజుల పాటు వర్షాలు పడితే పరిస్థితులు సాధారణానికి వస్తాయని స్థానికులు చెబుతున్నారు.

# గగ్గోలు "కుట్ర"

చేయకుండానే.. మీరు కొత్తగా ఒక ఇల్లు నిర్మాణం చేపట్టారు.. దానిని నిష్ణాతులైన కన్సల్టెంట్లతో డిజైన్లు చేయించి, ఇంజనీర్ల పర్యవేక్షణలో నిర్మాణం పూర్తి చేసిన నాలుగు నెలలకే ఆ ఇల్లు భూమిలోకి కుంగిపోయిందనుకోండి.? తప్పేవరిది.? బిల్డింగ్ కట్టిన స్థలంలో సరైన భూ పరీక్షలు చేయకుండానే, పైన నిర్మాణం చేపట్టారని మనకు అర్థమౌతుంది.

### తూచ్...తూచ్..

ఇందులో మా తప్పేమీ లేదు, తప్పంతా కింద కుంగిన మట్టిదే" అని ఆ ఇంజనీర్లు, కన్సల్టెంట్లు అంటే మీరేం చేస్తారు.?

"ఇల్లు కట్టేటప్పుడు కనీసం భూమిని పరిశీలించకుండా డిజైన్ ఎందుకు చేసారు.? భూమిని పటిష్టం చేయకుండా ఎందుకు నిర్మాణం చేసారు.?" అని వాళ్లందరినీ కోర్టుకీడ్చి నష్టపరిహారం వసూలు చేస్తారు. అవునా.? మరి ఈ కనీస అవగాహన మన "పెద్ద అధికారికి" ఎందుకు లోపించింది.?

### ఎందుకంటే

ఎవడూ మమ్మల్ని ప్రశ్నించడు అనే ధైర్యం, ఎన్ని వేల కోట్ల ప్రజాధనం వృధా అయినా తమకేమీ కాదన్న ధీమా, లేకుంటే ఇలా బరితెగించి! మాట్లాడడం అసాధ్యం.

### 4ఏళ్లకే వందేళ్లు..

100 ఏళ్ళు ఉండాల్సిన ప్రాజెక్టుకు 4ఏళ్లకే వందేళ్లు నిండినయ్ అయిన ఏ ఒక్కరి మీద చర్యలు లేవు. పైగా కాంట్రాక్టర్లకు శాలువాలు కప్పి సత్కారాలు. ఇప్పుడు ఏంచేయాలో తేల్చుకోవాల్సింది ప్రజలే.

### ఇవీ వైఫల్యాలు..

లక్షకోట్లు గుమ్మరించి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన నాలుగేళ్లలో బయటకొచ్చిన కొన్ని వైఫల్యాలు చూడండి:

1. మేడిగడ్డ పంప్ హౌజ్ ప్రొటెక్షన్ వాల్ కూలింది, పంప్ హౌజ్ మునిగింది, ఆరు మోటార్లు తుక్కుగా మారినై, మొత్తం మోటార్లు నీళ్ళల్లో మునిగినై రెండు సార్లు ఈ పంప్ హౌజ్ లో ప్రమాదాలు జరిగాయి.
2. మేడిగడ్డ గ్రావిటీ కెనాల్ కూలింది. ఇలా ఈ కాలువ కూలడం ఏటా ఒక తంతులా మారింది.
3. అన్నారం పంప్ హౌజ్ మునిగింది, మొత్తం మోటార్లన్నీ నీళ్ళల్లో మునిగినై
4. సుందిళ్ళ బ్యారేజీ కట్టలు దెబ్బతిన్నాయ్
5. మేడారం పంప్ హౌజులు క్రాకులిచ్చినయ్
6. రామడుగు సొరంగాలు కూలినయ్
7. మిడ్ మానేరు డ్యామ్ కుంగింది
8. కొండపోచమ్మ రిజర్వాయర్ కు పగుళ్లొచ్చినయ్

10. మల్లన్నసాగర్ కాలువకు బొక్కలు పడి మొత్తం కాలువ కుప్పకూలింది. పంది కొక్కులు 'ఈ బొక్కలు పెట్టినయ్' అని చెప్పారు
11. ఎక్కడికక్కడ పంపు హౌజులకు, సొరంగాలకు, కాలువలకు పెచ్చులూడు తున్నయ్
12. ఇప్పుడు మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టుకు గుండెకాయలాంటి మేడిగడ్డ బ్యారేజి కూడా కుంగింది.!

ఇంకా బయటకు రాని వైఫల్యాలెన్నో ఉన్నాయ్

# కేసీఆర్ చేతిలోనే తెలంగాణ సేఫ్

ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర ప్రజల మీద ప్రేమ తక్కువ అధికారం మీద యావ ఎక్కువ అని విమర్శించారు. అబద్ధాలతో అధికారంలోకి రావాలనుకుంటున్న కాంగ్రెస్‌తో జాగ్రత్తగా ఉండాలన్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో పదికి పది మనమే గెలవ బోతున్నామని స్పష్టం చేశారు. కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెలంగాణకు వచ్చి మేము ఐదు గంటలు కరెంట్ ఇస్తున్నామని అన్నాడని ఎద్దేవా చేశారు. మన రాష్ట్రంలో గత 8 ఏళ్లుగా వ్యవసాయానికి ఇబ్బంది లేకుండా కరెంట్ ఇస్తున్నామని చెప్పారు.

రైతుబంధు సృష్టి కర్త మన కేసీఆర్ నేడు తెలంగాలో బంగారంల రెండు పంటలు పక్కాగ పండుతున్నామయంటే అది కేసీఆర్ ఘనతే అన్నారు. ఒక నాడు కరువుతో ఉన్నాం. నేడు సస్యశ్యామలంగా మార్చుకున్నాం. మళ్లీ కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే 10ఏండ్లు వెనక్కి పోతామని హెచ్చరించారు. అందరం కలిసి అభివృద్ధిలో భాగస్వామ్యం అవుదామని పిలుపునిచ్చారు. పదకొండు సార్లు కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే ఏమీ చేయలేదని విమర్శించారు. బీజేపీకి ఒకటే సీటు వచ్చిందని ఈసారి డిపాజిట్లు కూడా రావన్నారు హరీశ్. బీజేపీ డక్ అవుట్, కాంగ్రెస్ రన్ అవుట్ అయితే, కేసీఆర్ సెంచరీ కొడుతారన్నారని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో 28 లక్షల మోటర్లు ఉన్న రైతులు కేసీఆర్‌ను కాదని ఇతర పార్టీలకు ఓటు వేయరన్నారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేసే అభ్యర్థి ఇప్పటి వరకు సర్పంచి కూడా కాలేదన్నారు. సునీతా రెడ్డిని ఎమ్మెల్యేను చేయండి మదన్ రెడ్డిని ఎంపీ చేసే బాధ్యత నాది అని హామీనిచ్చారు హరీశ్ రావు.

# ధనిక రాష్ట్రానికి పేద సీఎం

దాఖలు చేసిన అఫిడవిట్‌పై వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. ధనిక రాష్ట్రానికి పేద ముఖ్యమంత్రి నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అన్నట్లుంది కేసీఆర్ ఎన్నికల అఫిడవిట్ అంటూ ఎద్దేవా చేశారు.సెంటు భూమి, సొంత కారు కూడా లేని ఇలాంటి ముఖ్యమంత్రి బహుశా దేశంలో ఎక్కడా లేడు కావచ్చని సెటైర్లు సంధించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరు మీద వచ్చిన కమీషన్లన్ని ఎక్కడ దాచుకున్నారో సర్కారు భూములు అమ్మిన సొమ్ము ఎవరి జేబులు నింపారోనని అనుమానాలు వ్యక్తం చేశారు షర్మిల. అబద్దాలు ఆడితే అతికినట్లు ఉండాలంటారన్నారు వైఎస్ షర్మిల. పదేళ్లుగా ప్రతి పథకంలో తెలంగాణ సొమ్మును కేసీఆర్ అండ్ కో అందిన కాడికి దోచుకున్నారని ఆరోపించారు. అఫిడవిట్‌లో చూపిస్తున్న ఆస్తులు చూసి జనం ముక్కున వేలేసుకుంటున్నారన్నారు. ఎన్నికల్లో ఓట్ల కోసం వేల అబద్దాలు ఆడే కేసీఆర్ ఈ అఫిడవిట్‌లో మాత్రం నిజాలెందుకు చెప్తారని అభిప్రాయపడ్డారు. కేసీఆర్ హామీలు మోసం ఈ అఫిడవిట్ మెగా మోసమని చెప్పుకొచ్చారు షర్మిల.అయితే తాను పోటీ చేస్తున్న రెండు చోట్ల నుంచి కేసీఆర్ నామినేషన్లు దాఖలు చేశారు. కాగా ఈ నామినేషన్లలో తన పేరు మీద ఒక్క సెంటు భూమి కూడా లేదని పేర్కొన్నారు. ఉన్న భూములన్నీ ఉమ్మడి కుటుంబం పేరు మీదే ఉన్నాయని చూపించారు. కాగా తన కుటుంబం మీద సుమారు 60 ఎకరాలు ఉన్నట్టు నామినేషన్లో చెప్పుకొచ్చారు. అయితే తమ కుటుంబానికి 14 వాహనాలు ఉన్నట్టు చూపించిన కేసీఆర్ తన పేరు మీద ప్రత్యేకంగా ఒక్క కారు కూడా లేదని పేర్కొనటం గమనార్హం.

# జగన్ కాన్వాయ్‌లో వాహనాలు ఢీ

లాబొరేటరీని సీఎం జగన్ ప్రారంభించారు. పాలు, పాల ఉత్పత్తుల కల్తీని తనిఖీ చేయడం, నాణ్యతా పరీక్ష డయాగ్నస్టిక్ సేవలు, ఆహార, తృణధాన్యాలు, పప్పుల నమూనాలను , ఫార్మా అప్లికేషన్ పరీక్షల నిర్వహణకై దీన్ని ఏర్పాటు చేశారు.లి పులివెందులలో మొత్తం 38 ఎకరాల్లో రూ .14.04 కోట్లతో నిర్మించిన శిల్పారామంలో ఫేస్ లిఫ్టింగ్ పనుల ప్రారంభం. ఇందులో 28 ఎకరాల్లో శిల్పారామం కాగా 10 ఎకరాల్లో ఫంక్షన్ హాల్ ఉంది.లి మ్యూజికల్ వాటర్ ఫౌంటెన్ విత్ గ్యాలరీ, హిల్ టాప్ టవర్ విత్ 16.5 అడుగుల దివంగత ముఖ్యమంత్రి వైఎస్ విగ్రహం, హిల్ టాప్ పార్టీ జోన్, జిప్ లైన్ (రోప్ వే), బోటింగ్ ఐలాండ్ పార్టీ జోన్, చైల్డ్ ప్లే జోన్ ,వాటర్ ఫాల్, ఫుడ్ కోర్ట్, ఆర్టిసన్స్ స్టాల్స్ తో పాటు దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూర్చున్నట్లుగా ఎంట్రీ ప్లాజా, సీసీ రోడ్లు, పార్కింగ్ సదుపాయం, ఆహ్లాదకరమైన గ్రీనరీ దీని ప్రత్యేకతలు. రూ. 60 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న శ్రీ స్వామి నారాయణ గురుకుల పాఠశాలకు సీఎం శంకుస్థాపన చేశారు. భయంతోనే టీడీపీ నేతలపై దాడులకు తెగబడుతున్నారని నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'బాధితుడు మునిరత్నం పరిస్థితి విషమంగా ఉంది. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నా. ఆయనకు పార్టీ అండగా ఉంటుంది. వైసీపీ పాలనలో రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి.' అని ట్విట్టర్ వేదికగా మండిపడ్డారు.

### శాంతి భద్రతలు గాలికొదిలేశారు

టీడీపీ నేత మునిరత్నంపై వైసీపీ నేతల దాడిని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తీవ్రంగా ఖండించారు. 'మద్యం, గంజాయి మత్తులో చెవిరెడ్డి అనుచరులు దాడికి పాల్పడ్డారు. చెవిరెడ్డి తన చెంచాలను అదుపులో పెట్టుకోవాలి. సీఎం జగన్ గాల్లో తిరుగుతూ శాంతి భద్రతలను గాలికొదిలేశారు. వైసీపీ నేతలు ఎన్ని దాడులు చేసినా టీడీపీ వెనుకడుగు వేయదు. ఈ విషయాన్ని వైసీపీ గూండాలు గుర్తుంచుకోవాలి.' అని అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడి చేసిన వైసీపీ నేతలపై ఎస్పీ తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### ఇదీ జరిగింది

తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలో భీమవరం టీడీపీ గ్రామ కమిటీ సభ్యుడిగా మునిరత్నం వ్యవహరిస్తున్నారు. కాగా, మూలపల్లెకు చెందిన ఈశ్వరి, ఆమె మామ అన్నారెడ్డిల మధ్య పొలం విషయంలో వివాదం జరుగుతోంది. ఈ క్రమంలో ఇరు వర్గాలు పోలీసులను ఆశ్రయించారు. ఇది సివిల్ వివాదం కాబట్టి గ్రామపెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించుకుని సమస్య పరిష్కరించుకోవాలని పోలీసులు సూచించారు. దీంతో పంచాయతీ నిర్వహించగా, ఈశ్వరి తరఫున మునిరత్నం, అన్నారెడ్డికి మద్దతుగా చంద్రశేఖర్ రెడ్డి వచ్చారు. ఈ క్రమంలో వాగ్వాదం పెరిగి మునిరత్నంపై చంద్రశేఖర్ రెడ్డి అనుచరులు బండరాళ్లతో దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. దాడి అనంతరం వారు పరారయ్యారు. బాధితున్ని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనతో చంద్రగిరిలో ఉద్రిక్తత నెలకొంది. దాడిని ఖండించిన టీడీపీ నేతలు నిందితుల్ని కఠినంగా శిక్షించాలని టీడీపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# తెలంగాణలో ముగిసిన నామినేషన్ల ఘట్టం

అభ్యర్థులను అధికారులు అనుమతించారు. ఈ నెల 13న నామినేషన్ల పరిశీలన, 15 వరకూ విత్ డ్రాకు అవకాశం ఉంది. ఈ నెల 30న పోలింగ్ జరగనుండగా, డిసెంబర్ 3న ఫలితాలు విడుదల కానున్నాయి. చివరి రోజున రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల వద్ద కోలాహలం నెలకొంది.

### చివరి రోజు భారీగా

చివర రోజైన శుక్రవారం భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. గురువారం ఒక్కరోజే 1133 నామినేషన్లు దాఖలు కాగా, గురువారం వరకూ 2478 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు వెల్లడించారు. చివరి రోజు వెయ్యి వరకూ నామినేషన్లు దాఖలైనట్లు అంచనా వేస్తున్నారు. మరోవైపు, బీఫామ్ సమర్పణకు సైతం గడువు ముగిసింది. బీ – ఫామ్ సమర్పించని అభ్యర్థులను ఎన్నికల సంఘం స్వతంత్ర్య అభ్యర్థులుగా ప్రకటించనుంది. అలాగే, నామినేషన్లు వేసిన సమయంలో వందకు పైగా అభ్యర్థులు అఫిడవిట్స్ సమర్పించలేదు. వీరికి రిటర్నింగ్ అధికారులు నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు మొత్తం 2,644 నామినేషన్లు దాఖలయ్యాయి. అయితే, తాజా ఎన్నికల్లో ఈ సంఖ్య ఎక్కువయ్యే అవకాశం కనిపిస్తోంది. తెలంగాణలో ఈ నెల 30న పోలింగ్ జరగనుండగా, 3.17 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

### చివరి రోజు హడావుడి

తెలంగాణ ఎన్నికల సందర్భంగా అధికార బీఆర్ఎస్ 119 నియోజకవర్గాల్లో ముందుగానే బీఫామ్స్ ఇచ్చి సన్నద్ధం చేసింది. కాంగ్రెస్ 118 నియోజకవర్గాల్లో తమ అభ్యర్థులను నిలబెట్టగా పొత్తుల్లో భాగంగా ఓ స్థానాన్ని సీపీఐకు కేటాయించింది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఇవాళ కామారెడ్డిలో నామినేషన్ వేశారు. గురువారం రాత్రి కాంగ్రెస్ తుది జాబితా విడుదల చేయగా, బీజేపీ శుక్రవారం ఉదయం అభ్యర్థుల తుది జాబితాను ఖరారు చేసింది. 8 స్థానాలు జనసేనకు కేటాయించగా 111 స్థానాల్లో అభ్యర్థులను బరిలో నిలిపింది. కాగా, ఈ జాబితాలోనూ గందరగోళం నెలకొంది. చివరి నిమిషంలో ఇద్దరు అభ్యర్థులను మార్చింది. నామినేషన్ల దాఖలుకు మరికొద్ది సేపట్లో సమయం ముగుస్తుందనగా వేములవాడ, సంగారెడ్డి అభ్యర్థులను మార్పు చేసింది. వేములవాడ అభ్యర్థిగా మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు కుమారుడు వికాస్‌రావు, సంగారెడ్డి అభ్యర్థిగా పులిమామిడి రాజును ఆ పార్టీ ప్రకటించింది. తొలుత వేములవాడ అభ్యర్థిగా తుల ఉమ, సంగారెడ్డి అభ్యర్థిగా దేశ్‌పాండేను భాజపా ప్రకటించగా.. తాజాగా మార్పులు చేసింది.

అటు, కాంగ్రెస్ పార్టీలో సైతం చివరి రోజు నామినేషన్లలో గందరగోళం నెలకొంది. పటాన్ చెరు కాంగ్రెస్ అభ్యర్థిగా నీలం మధుకు తొలుత టికెట్ కేటాయించగా, టికెట్ ఆశించిన కాటా శ్రీనివాస్ గౌడ్ వర్గీయులు ఆందోళనకు దిగారు. సీనియర్ నేత దామోదర రాజనర్సింహ సైతం దీనిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో తుది జాబితాలో కాటా శ్రీనివాస్ గౌడ్ కు అవకాశం కల్పించారు. దీంతో అసంతృప్తికి గురైన నీలం మధు బీఎస్పీ తరఫున నామినేషన్ వేశారు. ఈ క్రమంలో ఆర్వో కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నారు. ఇరు వర్గాల వారు ఒకేసారి రావడంతో వివాదం నెలకొనగా, పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితి చక్కదిద్దారు. అభ్యర్థులు నామినేషన్ వేసిన అనంతరం వెళ్లిపోయారు.

# 18 మండలాల్లో కరువు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో 18 జిల్లాల్లో తీవ్రమైన కరవు నెలకొంది అన్నారు సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ.. రాష్ట్ర విభజన తర్వాత పంటలు వేయలేని దుస్థితిలో అన్నదాత ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 440 మండలాల్లో దుర్భరమైన పరిస్థితి ఉందన్న ఆయన.. నీటి ప్రాజెక్టుల్లో నీరు లేక .. ఒక ఎకరాకు కూడా నీరివ్వడం లేదన్నారు. కానీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాత్రం అసలు కరవు గురించే మాట్లాడరు అంటూ ఫైర్ అయ్యారు.. వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఎక్కడ దాక్కున్నాడు..? రెవెన్యూశాఖ మంత్రి అసలు పత్తాలేడు..! అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో బిజీగా ఉన్నారని దుయ్యబట్టారు. ఈ మధ్యే సీఎం వైఎస్ జగన్ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో కూడా కరువుపై చర్చ చేయకపోవడం దుర్మార్గం అన్నారు.

రాయలసీమ నుంచి వలసలు పోతున్నా పట్టించుకోరు అని ఆరోపించారు. కృష్ణా జలాల విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ.. ఆంధ్రప్రదేశ్‌కి అన్యాయం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ ఎన్నికలలో లబ్ది కోసమే గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. ఇక, ఈ నెల 20, 21 తేదీల్లో 30 గంటల పాటు నిరసన కార్యక్రమం విజయవాడలో చేపడతామని ప్రకటించారు సీపీఐ ఏపీ కార్యదర్శి కె. రామకృష్ణ.

# ఓ కుట్రతో సీఎం కామారెడ్డికి వస్తున్నడు

వాచ్ మేన్ గా జాయిన్ అయ్యాడు. ప్రభుత్వంలో ఎవరిని కలవాలని ప్రయత్నించినా ఆయనకు సాధ్యం కాలేదు. దిక్కుతోచక సచివాలయం ఎదుట ఉరి వేసుకొని లింబయ్య ప్రాణాలు వదిలాడు. వ్యవసాయ సమస్యలతో ఆయన చనిపోతే, కుటుంబ తగాదాల వల్ల చనిపోయాడని ప్రభుత్వం నివేదిక ఇచ్చింది. నువ్వు నిజంగా కోనాపూర్‌లో నీ కన్న తల్లి పుట్టి ఉంటే, నువ్వు ఆ తల్లికే పుట్టి ఉంటే ఈ కామారెడ్డి రైతులు చనిపోయినప్పుడు ఎందుకు వారిని ఆదుకోలేదు. పదేళ్ల తర్వాత ఓట్ల కోసం కామారెడ్డి గుర్తుకొచ్చిందా? గజ్వేల్‌లో ఈ పదేళ్లపాటు ఏం చేసినవ్. గజ్వేల్ ను బంగారు తునక లాగా చేసి ఉంటే అక్కడి నుంచి పారిపోయి కామారెడ్డికి ఎందుకు వస్తవ్ సన్నాసి. మీరు ఆలోచించండి. గజ్వేల్ లో వేల ఎకరాలు ఆక్రమించుకున్నడు. ఇప్పుడు కామారెడ్డి మీద పడ్డడు. మాస్టర్ ప్లాన్ పేరుతో ఓ కుట్రతో ఇక్కడికి వస్తున్నడు. ఆరోజు దీక్ష చేస్తే రాలేదు. ఇప్పుడు ఓట్ల కోసం వస్తున్నడు. గంపగోవర్ధన్ కూడా ఫీల్ అవుతున్నడు. నా సీటే కావాల్సొచ్చిందా? అని తిట్టుకుంటున్నడు. తెలంగాణకు రెండు సార్లు ముఖ్యమంత్రి చేస్తే లక్ష కోట్లు దోచుకున్నవు. హైదరాబాద్ లో వేల ఎకరాలు, జన్వాడ ఫాంహౌస్ లాంటివి ఎన్నో కట్టుకున్నరు. ప్రభుత్వ ఉద్యోగాలు రాలేదు. ఆ పరీక్షలు సరిగ్గా నిర్వహించలేకపోయావు. గ్రూప్స్ క్వశ్చన్స్ పత్రాలు జిరాక్స్ సెంటర్స్‌లో కనిపించాయి. సన్నాసి నీకు 10 ఏళ్లు ఇస్తే నీ యవ్వారం ఇట్ల ఏడ్చింది" అని రేవంత్ రెడ్డి ప్రసంగించారు.

### నేను సీబీఐ విచారణకు రెడీ, నువ్వు రెడీనా - రేవంత్ రెడ్డి

"కామారెడ్డి గడ్డమీద నుంచి తెలంగాణ భవిష్యత్ ను మీరు నిర్ణయించబోతున్నారు. యావత్ రాష్ట్రమంతా కామారెడ్డి తీర్పు కోసం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. కేసీఆర్ పాలనకు చరమగీతం పాడేందుకు కామారెడ్డి సిద్ధమైంది. గజ్వేల్ రైతుల ప్రాణాలతో చేలగాటమాడిన నువ్వు.. కామారెడ్డి రైతులను ఆదుకుంటావా? మాస్టర్ ప్లాన్ పేరుతో కేసీఆర్ ఒక కుట్ర తో కామారెడ్డికి వచ్చిండు. రైతులు తిరగబడటంతో కొడుకును పంపి మాస్టర్ ప్లాన్ రద్దు చేసిండు. రద్దయింది మాస్టర్ ప్లాన్ కాదు.. మీ ప్రభుత్వమే రద్దయింది.

ఒక బీసీ బిడ్డ గంపగోవర్ధన్ సీటు కేసీఆర్ గుంజుకున్నాడు. దోచుకున్నది చాలక మళ్లీ మూడోసారి సీఎం ను చేయాలని అడుగుతుండు. కామారెడ్డి ప్రజలు కేసీఆర్ ను బండకేసి కొట్టుడు ఖాయం. ఎమ్మెల్యేను కొనడానికి పోయిన రేవంత్ ను మీరు ఎమ్మెల్యే చేయొద్దు అని కేసీఆర్ అంటుండు. 40 ఎమ్మెల్యేలను 12 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలను, సర్పంచ్ లను కొన్నది కేసీఆర్. గంపగోవర్ధన్ ఏ పార్టీ వాడు ఆయన్ను టీడీపీ నుంచి నువ్వు కొనలేదా? రాష్ట్రాన్ని అమ్మకాలు, కొనుగోలు కేంద్రంగా మార్చిందే కేసీఆర్. కేసీఆర్ కు నేను సూటిగా సవాల్ విసురుతున్నా. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధుల కొనుగోళ్లపై సీబీఐ విచారణకు నేను సిద్ధం.. నువ్వు సిద్ధమా?బూచోడు వచ్చి మీ భూములు గుంజుకుంటాడు మీకు కనబడదు, మీకు వినబడదు. కామారెడ్డి ప్రజలకు న్యాయం జరగాలంటే ఇక్కడ కాంగ్రెస్ గెలవాలి. ఆరు గ్యారంటీలు అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాలి" అని రేవంత్ రెడ్డి మాట్లాడారు.

### కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్

తెలగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు నెలల్లో కుల గణన నిర్వహించి జనాభా ఆధారంగా బీసీ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. బీసీ–డీలో ఉన్న ముదిరాజులను బీసీ–ఏ లోకి మారుస్తామని, నేత కార్మికులకు 50 ఏళ్లు దాటితే పెన్షన్లు ఇస్తామని హామీ ఇచ్చింది. శుక్రవారం కామారెడ్డి లో జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో బీసీ డిక్లరేషన్‌ను కాంగ్రెస్ ప్రకటించింది. కర్నాటక సీఎం సిద్దరామయ్య, పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, షబ్బీర్ అలీతో, టీజేఎస్ చీఫ్ కోదండరామ్, కమ్యూనిస్టు ముఖ్య నేతలతో పాటు పలువురు నాయకులు హాజరైన ఈ సభలో బీసీలకు కీలక హామీలు ఇచ్చింది.

### స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్

స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ 42 శాతం పెంచుతామని, బీసీ సబ్ ప్లాన్ ప్రవేశ పెట్టడంతో పాటు వైన్ షాపులో గౌడ్లకు ప్రస్తుతం ఇస్తున్న 15 రిజర్వేషన్ 25 శాతానికి పెంచుతామని పేర్కొంది. జనగామ జిల్లాను సర్వాయి పాపన్న సర్దార్ పాపన్న పేరు పెడుతామని, ఐదేళ్లలో బీసీల అభివృద్ధి కోసం లక్ష కోట్ల ఖర్చు చేస్తామని, రాష్ట్రంలో మూడు చోట్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్లను ఏర్పాటు చేస్తమని హామీ ఇచ్చింది. ప్రతి మండలానికి ఓ బీసీ గురుకులాన్ని ఏర్పాటు చేయడంతో పాటు బీసీ సంక్షేమ శాఖను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి జిల్లాకు బీసీ భవన్ ఏర్పాటు చేయబోతున్నట్లు పేర్కొన్నారు.

### చేనేత కార్మికులకు 50 ఏళ్లు దాటితే పెన్షన్

బీసీ సబ్ ప్లాన్ ను ప్రవేశపెట్టనున్నట్టుగా కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఐదేళ్లలో బీసీల అభివృద్ధికి లక్ష కోట్లను ఖర్చు చేయనున్నట్టుగా కాంగ్రెస్ వివరించింది. బీసీ కార్పోరేషన్ ద్వారా ఒక్కొక్కరికి రూ. 10 లక్షల రుణ సౌకర్యం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. చేనేత కార్మికులకు 50 ఏళ్లు దాటితే పెన్షన్ అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. జనగామ జిల్లాను సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా మారుస్తామని హస్తం పార్టీ ప్రకటించింది. రాష్ట్రంలో మూడు చోట్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్లను ఏర్పాటు చేస్తామని ఆ పార్టీ తెలిపింది.

### బీసీ డిక్లరేషన్ లోని అంశాలు:

- స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు 22 నుంచి 42 శాతానికి పెంపు.
- బీసీలకు రాజకీయంగా మరిన్నీ అవకాశాలు.
- ప్రతి మండలంలో బీసీలకు ప్రత్యేక గురుకులాలు.
- ఐదేళ్లలో బీసీల అభివృద్ధికి రూ.లక్ష కోట్లు.
- 50ఏళ్లు దాటిన పద్మశాలీలకు పించన్ సౌకర్యం.
- మహాత్మ జ్యోతి బాపులే సబ్ ప్లాన్ కింద ప్రతి ఏటా రూ.20వేల కోట్లు.
- జిల్లా కేంద్రాల్లో బీసీలకు ప్రత్యేక భవనాలను నిర్మాణం.
- విశ్వకర్మలు, మున్నూరు కాపుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు.
- గద్వాల్, సిరిసిల్ల, నారాయణ్ ఖేడ్ లో పవర్ లూమ్స్ ఏర్పాటు
- రజకుల కోసం రూ.10 లక్షల సబ్సిడీ.
- కాంగ్రెస్ ప్రభుత్వంలో వెనుకబడిన తరగతుల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు.
- వెనుకబడిన వర్గాల పిల్లల కోసం రూ.10 లక్షల రుణం సాయం.
- జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్ పెంపు
- వైన్స్ ఓటెండర్లలో గౌడ్స్ రిజర్వేషన్ మరింత పెంపు.

# కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్

### స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్

స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ 42 శాతం పెంచుతామని, బీసీ సబ్ ప్లాన్ ప్రవేశ పెట్టడంతో పాటు వైన్ షాపులో గౌడ్లకు ప్రస్తుతం ఇస్తున్న 15 రిజర్వేషన్ 25 శాతానికి పెంచుతామని పేర్కొంది. జనగామ జిల్లాను సర్వాయి పాపన్న సర్దార్ పాపన్న పేరు పెడుతామని, ఐదేళ్లలో బీసీల అభివృద్ధి కోసం లక్ష కోట్ల ఖర్చు చేస్తామని, రాష్ట్రంలో మూడు చోట్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్లను ఏర్పాటు చేస్తమని హామీ ఇచ్చింది. ప్రతి మండలానికి ఓ బీసీ గురుకులాన్ని ఏర్పాటు చేయడంతో పాటు బీసీ సంక్షేమ శాఖను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి జిల్లాకు బీసీ భవన్ ఏర్పాటు చేయబోతున్నట్లు పేర్కొన్నారు.

### చేనేత కార్మికులకు 50 ఏళ్లు దాటితే పెన్షన్

బీసీ సబ్ ప్లాన్ ను ప్రవేశపెట్టనున్నట్టుగా కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఐదేళ్లలో బీసీల అభివృద్ధికి లక్ష కోట్లను ఖర్చు చేయనున్నట్టుగా కాంగ్రెస్ వివరించింది. బీసీ కార్పోరేషన్ ద్వారా ఒక్కొక్కరికి రూ. 10 లక్షల రుణ సౌకర్యం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. చేనేత కార్మికులకు 50 ఏళ్లు దాటితే పెన్షన్ అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. జనగామ జిల్లాను సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా మారుస్తామని హస్తం పార్టీ ప్రకటించింది. రాష్ట్రంలో మూడు చోట్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్లను ఏర్పాటు చేస్తామని ఆ పార్టీ తెలిపింది.

### బీసీ డిక్లరేషన్ లోని అంశాలు:

- స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు 22 నుంచి 42 శాతానికి పెంపు.
- బీసీలకు రాజకీయంగా మరిన్నీ అవకాశాలు.
- ప్రతి మండలంలో బీసీలకు ప్రత్యేక గురుకులాలు.
- ఐదేళ్లలో బీసీల అభివృద్ధికి రూ.లక్ష కోట్లు.
- 50ఏళ్లు దాటిన పద్మశాలీలకు పించన్ సౌకర్యం.
- మహాత్మ జ్యోతి బాపులే సబ్ ప్లాన్ కింద ప్రతి ఏటా రూ.20వేల కోట్లు.
- జిల్లా కేంద్రాల్లో బీసీలకు ప్రత్యేక భవనాలను నిర్మాణం.
- విశ్వకర్మలు, మున్నూరు కాపుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు.
- గద్వాల్, సిరిసిల్ల, నారాయణ్ ఖేడ్ లో పవర్ లూమ్స్ ఏర్పాటు
- రజకుల కోసం రూ.10 లక్షల సబ్సిడీ.
- కాంగ్రెస్ ప్రభుత్వంలో వెనుకబడిన తరగతుల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు.
- వెనుకబడిన వర్గాల పిల్లల కోసం రూ.10 లక్షల రుణం సాయం.
- జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్ పెంపు
- వైన్స్ టెండర్లలో గౌడ్స్ రిజర్వేషన్ మరింత పెంపు.

# కోనప్పా ఇక ఆంధ్రా వెళ్లిపో

## – సిర్పూర్‌లో బండి సంజయ్ వార్నింగ్



సిర్పూర్ (ప్రశ్న న్యూస్) సిర్పూర్ కాగజ్ నగర్ బీజేపీ అభ్యర్థిగా డాక్టర్ పాల్వాయి హరీష్ రావు నామినేషన్ వేసిన సందర్భంగా సిర్పూర్ లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో బండి సంజయ్ మాట్లాడారు. "తెలంగాణలో తొలి ఓటరున్న నియోజకవర్గం సిర్పూర్ కాగజ్ నగర్ బీజేపీ తొలి విజయం కూడా ఇక్కడే కోనప్పా ఇక చాలప్ప ఇగ ఆంధ్రాకు వెళ్లిపో అప్పా 10 ఏళ్ల కింద ఈ నియోజకవర్గం ఎట్లుందో ఇప్పుడట్లనే ఉంది. బస్టాండ్ లేదు. ఆసుపత్రి లేదు మరి ఏం పీకడానికి ఎమ్మెల్యే ఉన్నడు? ఆయనకు ఎందుకు ఓటేయాలి? అని ప్రశ్నించారు. ఎంతో మంది రైతులున్నరు. కానీ వంద ఎకరాలకైనా సాగునీరిచ్చిండా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. నదులకు నడక నేర్పిన ఇంజనీర్ కేసీఆర్ కు కాగజ్ నగర్ రైతులు కనబడతలేదా? ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు మేడిగడ్డకు పోతే మరి ఇక్కడి రైతుల సంగతేందని అడగడు బ్రిడ్జి లు కావాలని, రోడ్లు కావాలని అడగడు. ఏమైనా అంటే కేంద్రం నిధులిస్తలేదని బద్నాం చేసుడు తప్ప ఆయన చేసిన పని ఒక్కటైనా ఉందా? వార్ధా నది మీద ప్రాజెక్ట్ కడతానని మాయమాటలు చెబుతూ మళ్లీ ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తున్నడని బండి సంజయ్ ఆరోపించారు. కేవలం అధికారం, డబ్బు తో ఎలక్షన్ లో గెలవాలనుకుంటున్నడే తప్ప ఏనాడైనా ఫలానా పని చేశాను? ఫలానా చోట అభివృద్ధి చేశానని చెప్పిండా? పల్లెల్లోకి పోయి ఓపెన్ గా ప్రజలతోముఖముఖి ఏర్పాటు చేసి అభివృద్ధి చెప్పే ధైర్యం ఉందా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఎమ్మెల్యే కోనేరు కొనప్ప సొంత ఎజెండా తో కాంట్రాక్టు లు తన సొంత మనుషులకే ఇస్తున్నాడు. అంబలి, అన్నదానం చేస్తున్నానని ప్రచారం చేసుకుంటాడే తప్ప ప్రజల అభివృద్ధి గురించి మాత్రం పట్టించుకోడు. నియోజక వర్గంలో వ్యాపారాలను అన్ని కంట్రోల్ చేస్తున్నాడు. కనీస సౌకర్యాలు కల్పించక ఏ ముఖం తో ఓట్లు అడుగుతున్నడో చెప్పాలన్నారు. కొనప్పా అతని సోదరులు లిక్కర్ వ్యాపారం, బియ్యం దందా తో పాటు మట్కా ప్రోత్సహిస్తున్నారు. ఎస్పీ ఎం కంపెనీ లో ఇప్పుడు లోకల్ వాళ్ళ కన్నా నాన్ లోకల్, నార్త్ ఇండియా వాళ్ళే ఎక్కువ ఉన్నరు. లోకల్ వాళ్ళ కోసం కంపెనీ తెరిపించారా లేక నాన్ లోకల్ వాళ్ళ కోసం తెరిచారా? మన రాష్ట్రం ప్రజల సొమ్ముతో సబ్సిడీ లు ఇస్తూ వేరే రాష్ట్రం వ్యక్తులకు మేలు చేస్తే లాభం చేస్తారా? లోకల్ నిరుద్యోగుల కోసం ఒక కొత్త కంపెనీ ఏర్పాటు చేసే ఆలోచన కూడా చేయలేదు. ఇంత నిర్లక్ష్యమా? అని పరశ్నించారు. అంబలి, అన్నదానం తప్ప అభివృద్ధి చేసినవా? అభివృద్ధి జరగకపోతే.. ఉద్యోగాలియ్యకపోతే రాజీనామా చేసి వెళ్లిపోవాలే తప్ప ఇంకా ఎందుకు పోటీ చేస్తున్నట్లు? చేసిన పాపాలన్నీ పోవాలని, మళ్లీ గెలవాలని అన్నదానం చేస్తే గెలుస్తాననుకుంటున్నవా? నువ్వు చేసిన పాపాలు ఊరికే పోవన్నారు. ఎస్పీఎం కంపెనీ నడుపుతున్న జేకే యాజమాన్యం మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే కోనేరు కొనప్ప కుమ్మక్కై కార్మికుల, ఉద్యోగుల పొట్ట కొడుతున్నరు. కంపెనీ రీ ఓపెన్ చేశామని చెప్పే సర్కార్, ఎమ్మెల్యే లు కంపెనీ తెరిచిన తర్వాత ఎంతమంది స్థానికులకు మేలు చేశారో దమ్ముంటే సమాధానం చెప్పాలి? సిర్పూర్ ను అభివృద్ధి ఎందుకు చేయడం లేదని కేసీఆర్ ను నిలదీసే దమ్ముందా కోనప్పకు మీ కోసం పోరాడితే జైలుకు పోయిన చరిత్ర పాల్వాయి హరీష్ ది కోవిడ్ తో బాధపడుతున్నా వినకుండా హరీష్ ను గుంజుకుపోయి జైల్లో వేయించిన నీచుడు కోనప్ప అయినా భయపడకుండా పోరాడిన చరిత్ర హరీష్ రావు కుటుంబానిదేనన్నారు. మీకోసం కొట్లాడిన పార్టీ బీజేపీ అని ప్రజలకు బండి సంజయ్ చెప్పారు. 50 లక్షల మంది నిరుద్యోగులు, 40 లక్షల మంది రైతులు, లక్షలాది మంది రైతులు, విద్యార్థులు, మహిళల పక్షాన యుద్ధం చేసినం. కేసులు పెట్టినా జైలుకు పంపినా భయపడకుండా మీకు అండగా ఉన్నం తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి నిధులన్నీ కేంద్రానివే జీతాలే ఇయ్యలేనోడు మళ్లీ అధికారంలోకి వస్తే అప్పులెలా తీరుస్తడు. జీతాలెట్ల ఇస్తడు. ఉన్న భూములన్నీ అమ్మేసిండు. గల్లీగల్లీకి మద్యం షాపులు పెట్టిండు ఇగ అమ్మడానికి ఏమీ లేవు. మరెట్లా జీతాలెస్తడో చెప్పాలన్నారు. దళిత బందు, బీసీ బందుల పేరు మీదే దళిత, బలహీన వర్గాల దగ్గర కమిషన్లు మింగిన రాబందులు మీరు గెలుస్తానని ఎట్లనుకున్నరు? 50 లక్సల మంది నిరుద్యోగుల జీవితాలను నాశనం చేస్తివి. 40 లక్షల మంది రైతులను అరిగోస పెడితివి. పేపర్ లీకులతో, పరీక్ష నిర్వహించడం చేతగాక లక్షల మంది విద్యార్థులను ఆగం చెసినవ్ ఉద్యోగులను ఆగమాగం చేస్తివి. కన్పించిన భూమినల్లా కబ్జా చేస్తివి. కమీషన్ల పేరుతో లక్షల కోట్లు దోచుకుంటివి. గెలిచినప్పటి నుండి ఫాంహౌజ్ కే పరిమితిమై కులుకుతుంటివి. 4 కోట్ల మంది ప్రజల ఉసురు పోసుకుంటివి. ఎట్లా గెలుస్తాననుకున్నవని బండి సంజయ్ ప్రశఅనించారు. సిగ్గు లేకుండా మళ్లీ గెలిచేందుకు కేసీఆర్ కాంగ్రెస్, ఎంఐఎం తో కలిసి కుట్ర చేస్తున్నడన్నారు. ఒవైసీ వావివరసలు మర్చేసి కేసీఆర్ ను మామ అంటున్నడు ఎన్నికలకు ముందు అన్నదమ్ములట ఎన్నికలొస్తే మామా అల్లుళ్లట ఎన్నికలయ్యాక బావ బామ్మర్దులట. ఇవేం వరసలు? ఇట్లాంటోళ్లను ఓడించాలని పిలుపునిచ్చారు. సిర్పూర్ లో 80 శాతం మంది ఓటు బ్యాంకు మారి బీజేపీని గెలిపిస్తే కబ్జా చేరలో ఉన్న గోండు ఖిల్లాను విడిపించి మీకు అప్పగించే బాధ్యత తాను తీసుకుంటానని బండి సంజయ్ భరోసా ఇచ్చారు. సిర్పూర్ కాగజ్ నగరలో ఎంఐఎం అరాచకాలను ఎట్లా భరిస్తున్నరు? ఒక వర్గానికే చెందిన వాళ్లు ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు అవుతుంటే మీరేం చేస్తున్నరని ప్రస్నించారు.

# 10 వేల కోట్లు ఎక్కడా

**విజయవాడ :** టీడీపీ ప్రభుత్వం పేద లకోసం నిర్మించిన టిడ్కోఇళ్లను బ్యాంకుల్లో తాకట్టుపెట్టి తీసుకున్న రూ. 10 వేల కోట్లు ఎవరిజేబుల్లోకి వెళ్లాయో చెప్పాలని టీడీపీ నేత బొండా ఉమ మహేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం పేదలకు శాశ్వతంగా ఒక ఆస్తిని ఇవ్వాలనే సదుద్దేశంతో వారి సొంతింటికలను చంద్రబాబునాయుడు నిజం చేస్తే, జగన్ రెడ్డి నాలుగున్నరేళ్లు అధికారంలో ఉండి వారి కలల్ని కలలుగానే ఉంచాడని, టీడీపీ హయాంలో షీర్ వాల్ టెక్నాలజీతో పేదలకోసం నిర్మించిన 3.13లక్షల ఇళ్లను, జగన్ రెడ్డి బ్యాంకుల్లో తనఖాపెట్టి అప్పులు తీసుకోవడం, అతని సిగ్గుమాలిన తనానికి నిదర్శనమని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు."2014-19 మధ్యన టీడీపీప్రభుత్వం నిర్మించిన ఇళ్లు దాదాపు 90శాతం వరకు పూర్తయ్యాయి. కొన్నిచోట్ల మొత్తం నిర్మాణమే పూర్తయింది.

చంద్రబాబు పేదలకోసం నిర్మించిన టిడ్కోఇళ్లను వారికి కేటాయించకుండా.. 30లక్షల ఇళ్లపట్టాలు పేదలకు పంచుతున్నట్టు ప్రకటనలు చేసి ప్రభుత్వం రూ. 7వేలకోట్లు కొట్టేసిందని బొండా ఉమ ఆరోపించారు. చాలీ చాలని ఇంటి జాగాలు.. నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో పేదలకు ఇచ్చి.. వారిన ఉద్ధరించినట్టు జగన్ అతని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుందన్నారు. టీడీపీప్రభుత్వం గతంలో పేదలకోసం కట్టించిన ఇళ్లను వారికి ఇవ్వని జగన్ రెడ్డి.. ఆ ఇళ్లను బ్యాంకుల్లో తాకట్టుపెట్టి... లబ్ధిదారులకే తెలియకుండా రూ.10వేలకోట్ల రుణం తీసుకొచ్చాడు. రు లబ్ధిదారులకు ఇళ్లు ఇస్తున్నామని.. వాటికి సంబంధించిన కొద్దిగొప్పాపనులు పూర్తిచేయాల్సి ఉందని బ్యాంకులకు చెప్పి జగన్ ప్రభుత్వం రుణాలు పొందిందని బొండా ఉమ తెలిపారు. అలా తీసుకున్న రుణాలకు ఈ ప్రభుత్వం రెండేళ్ల కాలపరిమితి అడిగింది. రెండేళ్లు అయినా బ్యాంకుల్లో అప్పు తీసుకున్న జగన్ రెడ్డి ప్రభు త్వం ఇళ్ల నిర్మాణం పూర్తిచేయలేదు. దాంతో బ్యాంకులు నేరుగా లబ్ధిదారులకే నోటీసు లు పంపిస్తున్నాయన్నారు. అంతటితో ఆగకుండా చివరకు ఇళ్ల లబ్ధిదారులకు మరే బ్యాంకులో రుణం పుట్టకుండా వారిని ఎన్.పీ.ఏ జాబితాలో చేర్చా యని ఆరోపించారు.

బ్యాంకుల నుంచి ఒత్తిడి రావడం..ఇళ్లు వేలం వేస్తామని చెప్పడంతో రాష్ట్రవ్యాప్తం గా ఇళ్లు లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. బ్యాంకులు ఎన్..పీ.ఏలుగా ప్రకటించిన పేదల్ని తిరిగి రెగ్యులర్ స్టేటస్ లో పెట్టేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. టీడీపీ ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చి ఉంటే.. పేదలకోసం గతంలో నిర్మించిన 3.13లక్షల ఇళ్లకు తోడు రాష్ట్రంలోని ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చేది. నేడు బ్యాంకులవారు పేదలపై పడి తీసుకున్న రుణం చెల్లించాలని అడిగే పరిస్థితి కూడా ఉండేది కాదు. గతంలో టీడీపీప్రభుత్వం పేదలకు కేటాయించిన ఇళ్లతో పాటు...అంతకు ముందు ఉమ్మడి రాష్ట్రంలోని ప్రభుత్వాలు 15, 20 ఏళ్లక్రితం పేదలకు ఇచ్చిన ఇళ్లపై కూడా జగన్ రెడ్డి ప్రభుత్వం వన్ టైమ్ సెటిల్మెంట్ స్కీమ్ కింద ప్రజలనుంచి డబ్బులు వసూలు చేసిందని ఆరోపించారు. ప్రజలకే తెలియకుండా వారిని మోసగిస్తూ... రాష్ట్రాన్ని లూఠీ చేసిన జగన్ రెడ్డి మరలా ముఖ్యమంత్రి కావడానికి ప్రభుత్వసొమ్ముతో వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమానికి శ్రీకారంచుట్టాడని బొండా ఉమ ఆరోపించారు. జగన్ అతని ప్రభుత్వం ఏపీ నీడ్స్ జగన్ అంటుంటే.. ప్రజలంతా ముక్తకంఠంతో ఏపీ హేట్స్ జగన్ అంటున్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రుల్ని మరలా రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలో చెప్పాలని ప్రజలే నిలదీస్తున్నారు. జగన్ రెడ్డి అతని ప్రభుత్వం మాఫియాగా ఏర్పడి తమను దోచుకుందనే వాస్తవాన్ని.. నాలుగున్నరేళ్లలో అంతులేని అవినీతి జరిగిందనే నిజాన్ని ప్రజలు గ్రహించారు. ఎంతత్వరగా ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపుదామా అని ఏపీ ప్రజానీకం ఎదురు చూస్తోందని స్పష్టం చేశారు. టిడ్కోఇళ్ల లబ్ధిదారులకు తెలియకుండా ఇళ్లు తాకట్టుపెట్టి తీసుకొచ్చిన రూ.10వేల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయో ముఖ్యమంత్రి చెప్పాలని బొండా ఉమ డిమాండ్ చేశారు. జగనన్న కాలనీల ముసుగు లో పేదలకు కేటాయించిన సెంటుపట్టాలు... తూతూమంత్రంగా జరుగుతున్నఇళ్ల నిర్మా ణం అంతా ఈ ప్రభుత్వ అవినీతిలో భాగంగా జరిగిందే. గత ప్రభుత్వం పేదలకోసం నిర్మించిన ఇళ్లకు నేడు బ్యాంకు అధికారులు నోటిసులివ్వడం కూడా జగన్ రెడ్డి అవినీ తిలో భాగమనే చెప్పాలి. ఇళ్ల నిర్మాణం విషయంలోనే కాదు.. అనేక పథకాలతో ఏ ప్రభుత్వం ఏ నాయకుడు తమకు మంచిచేశాడో...తమ బిడ్డల భవిష్యత్ గురించి ఆలోచించాడో ప్రజలు గ్రహించాలి." అని బొండా ఉమా విజ్ఞప్తి చేశారు.

# మైనారిటీ, బీసీల మధ్య కాంగ్రెస్ చిచ్చు

### – కాంగ్రెస్ మైనారిటీ డిక్లరేషన్ పై

### కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ముస్లింలు, బడుగు వర్గాల మధ్య చిచ్చు పెడుతోందని మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ ను ఆయన విమర్శించారు. మైనారిటీలను బీసీల్లో చేరుస్తామని కాంగ్రెస్ చేసిన ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. మైనారిటీల విషయంలో కాంగ్రెస్, బీజేపీ ఆలోచనలు ఒకేలా ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ గతంలోనూ చాలాసార్లు తప్పుడు వాగ్దానాలు ఇచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. '2004 - 14 మధ్య కాంగ్రెస్ మైనారిటీల కోసం ఏం చేసింది. పదేళ్లలో కాంగ్రెస్ మైనారిటీల కోసం రూ.930 కోట్లు ఖర్చు చేస్తే, గత పదేళ్లలో బీఆర్ఎస్ రూ.10 వేల కోట్లు ఖర్చు చేసింది. బీజేపీ స్ఫూర్తితో కాంగ్రెస్ ఈ మైనారిటీ డిక్లరేషన్ ఇచ్చినట్లుంది.' అని కేటీఆర్ పేర్కొన్నారు.

#### కాంగ్రెస్, బీజేపీల ఆటలు

కాంగ్రెస్ తప్పుడు వాగ్దానాలు చేయడంలో దిట్ట అని కేటీఆర్ మండిపడ్డారు. గతంలోనూ ఇలాంటి హామీలనే ఇచ్చి ఒక్కటీ నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. 'ముస్లిం మైనారిటీలను బీసీలుగా గుర్తిస్తామని కాంగ్రెస్ చెబుతోంది. అలా చేస్తే మైనారిటీల ప్రత్యేక హోదా పోతుంది. మైనారిటీ డిక్లరేషన్ పేరుతో ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో చిచ్చు పెట్టాలని చూస్తోంది. ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు రాజ్యాంగపరంగా మతపరమైన మైనారిటీలు. వీరి విషయంలో బీజేపీ, కాంగ్రెస్ ఆటలాడుతున్నాయి.' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

#### 'కుట్రలో భాగమే'

బీసీల కులగణనలోకి ముస్లింలను చేరుస్తామని కాంగ్రెస్ డిక్లరేషన్ చెబుతోందని, ఇది ఓ కుట్ర అని కేటీఆర్ ధ్వజమెత్తారు.



ఈ డిక్లరేషన్ ను వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టం చేశారు. గజ్వేల్ లో కేసీఆర్ పై పోటీ చేస్తున్న ఈటల రాజేందర్, కామారెడ్డిలో రేవంత్ రెడ్డి ఇద్దరూ ఓటమి పాలవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈసారి రాష్ట్రంలో బీజేపీకి ఒక్క సీటు కూడా వచ్చే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు.

# ప్రతి రక్తదాత ప్రాణదాతే

### – రిజిస్ట్రార్ దినేష్ శంకర్ రెడ్డి

**తాడేపల్లిగూడెం :** రక్తదానం చేసే ప్రతి రక్తదాత ప్రాణధాతతో సమానమని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి అన్నారు. నిట్ లోని రవీంద్ర కళాభారతి ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ తల్లి జన్మనిస్తే రక్తదాత పునర్జన్మనిస్తారని చెప్పారు. ఆపదలో ఉన్నవారికి సరైన సమయానికి రక్తం అందక ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారని, అత్యవసర పరిస్థితిలో ఉన్నవారికి విద్యార్థులు రక్తదానం చేసి నిండు ప్రాణాలను కాపాడటంతో పాటు వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని సూచించారు. రక్తం దానం చేస్తే నీరసించిపోతారనే అపోహ కొంత మందిలో ఉందని, ఆరోగ్యంగా ఉన్నవారు ఎన్నిసార్లైనా రక్తదానం చేయవచ్చని, ఎటువంటి ఇబ్బందులు ఉండవని వివరించారు. అనంతరం రిజిస్ట్రార్ దినేష్ శంకర్ రెడ్డి, డీన్ ప్లానింగ్ అండ్ డెవలప్ మెంట్ డాక్టర్ ఎన్.జయరామ్ రక్త దానం చేసి విద్యార్థుల్లో స్ఫూర్తినింపారు. ఏలూరు ప్రభుత్వాసుపత్రి వైద్యురాలు పావని ఆధ్వర్యంలో సిబ్బంది మొత్తం 210 మంది విద్యార్థుల నుంచి రక్తాన్ని సేకరించారు. రక్తదానం చేసిన విద్యార్థులకు హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ అధికారులు హ్యాండ్ బ్యాగులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ జీవి వీరేష్ కుమార్, ఆచార్యులు డాక్టర్ సందీప్, హెచ్ డి ఎఫ్ సి గూడెం బ్రాంచ్ మేనేజర్ వెంకట్రాజు, బ్యాంక్ అగ్రికల్చర్ లోన్స్ డిస్ట్రిక్ హెడ్ ప్రసాద్, ఆపరేషన్ క్లస్టర్ రూపేస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత జుగుప్సాకరంగా రాజకీయాలు నేతలను మోసం చేసిన కిషన్ రెడ్డి

### స్టులో ఒకరి పేరు, బి ఫోరమ్ మరొకరికి

### బిజెపి టికెట్ల కేటాయింపులో గందరగోళం

### పార్టీ కోసం కష్టపడ్డ వాళ్లకు మొండి చేయి





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాలు అత్యంత జుగుప్సాకరంగా సాగుతున్నాయి. ఇప్పటికే ప్రధాన పార్టీలు అభ్యర్థులను ప్రకటించగా%ా% ఇవాళ నామినేషన్లకు చివరి తేదీ కావటంతో పలువురు అభ్యర్థులకు షాక్ ఇస్తున్నాయి పలు పార్టీలు. ఇక బీజేపీ కూడా సంగారెడ్డి, వేములవాడ అభ్యర్థులను మార్చింది. సంగారెడ్డిలో దేశ్ పాండే రాజేశ్వరరావును అభ్యర్థిగా ప్రకటించి%ా% పులిమామిడి రాజుకు బీ ఫాం ఇచ్చింది బీజేపీ. అభ్యర్థిని అధికారికంగా ప్రకటించి.. బీ ఫాం మాత్రం వేరే వాళ్ళకు ఇవ్వడం ఏంటని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు.

#### అంధ పాతాళానికి..

అసలు బిజేపిలో ఏం జరుగుతుందో అని సామాన్య కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. ఎన్నో ఏళ్ల నుండి పార్టీ జెండా మోసిన నాయకులకు కాకుండా నిన్న మొన్న వచ్చిన నాయకులకు పెద్ద పీట వేయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆరు నెలల క్రితం వరకు బిఆర్ ఎస్ పార్టీకి ప్రత్యామ్యాయంగా ఎదిగిన పార్టీ ప్రస్తుతం అంధ పాతాళానికి దిగజరిపోయింది. బిజేపి అగ్రనేతలు తీసుకునే నిర్ణయాల వల్ల పార్టీ అధికారంలోకి రావడం అటుంచితే కనీసం పోటీ ఇచ్చే స్థాయిలో కూడా లేదు అని సామాన్య కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు.

#### బిఆర్ఎస్ తో కుమ్మక్కు..

ఎప్పుడైతే బండి సంజయ్ ని అధ్యక్ష పదవి నుండి తప్పించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని అధ్యక్షుడిగా కూర్చోపెట్టారో అప్పటి నుండి పార్టీలో నిస్తేజం ఆవహించింది. బిజేపి హై కమాండ్ తీసుకునే నిర్ణయం వల్ల తెలంగాణలో బిజేపి పార్టీ గ్రాఫ్ పడిపోయిందని విశ్లేషకులు అంటున్నారు. బిఆర్ ఎస్ పార్టీ తో కుమ్మకై ఆ పార్టీకి అనుకూలంగా నిర్ణయాలు ఉంటున్నాయని ఇన్ని రోజులు బిఆర్ ఎస్ పార్టీ కి తామే ప్రత్యామ్యాయం అని బిఆర్ ఎస్ అవినీతిపై పోరటం చేశామని కానీ ప్రస్తుతం హై కమాండ్ తీసుకునే నిర్ణయాలు బిఆర్ ఎస్ పార్టీ ముచ్చటగా మూడోసారి అధికారంలోకి తీసుకురావడానికి దోహదపడుతున్నాయని కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. అందుకోసమే నామమాత్రంగా అసలు పోటీ ఇవ్వలేని వాళ్ళకు బీ ఫాంలు ఇస్తున్నారని అంతరగంగా చర్చ జరుగుతుంది. బిఆర్ ఎస్ పార్టీకి అనుకూలంగా నిర్ణయాలు ఉంటున్నాయని చాలా మంది నేతలు బిజేపిని వీడి కాంగ్రెస్ లో చేరారు. ఇంకొంతమంది సైలెంట్ అయిపోయారు.

#### పోటీలో లేని అగ్రనేతలు..

తెలంగాణ బిజేపి అగ్రనేతలు చాలా మంది పోటీకి నిరాకరించారు. స్వయంగా రాష్ట్ర అధ్యక్షుడు అయిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్టీని ముందుండి నడిపించాల్సింది పోయి ముందే చేతులెత్తేశాడు. లక్ష్మణ్, డికె అరుణ, జితేందర్ రెడ్డి లాంటి నేతలు పోటీకి దూరంగా ఉన్నారు. ఇదంతా బి ఆర్ఎస్ తో ముందస్తు ఒప్పందంలో భాగంగానే గెలిచే నేతలంతా పోటీకి దూరంగా ఉన్నారని గుస గుసలు వినిపిస్తున్నాయి. బండి సంజయ్ అధ్యక్షుడిగా ఉన్నంత వరకు బిఆర్ ఎస్ పాలన, అవినీతిపై విరుచుకపడ్డ పార్టీ. గత ఆరు నెలలుగా సైలెంట్ అయిపోయింది. ప్రధాని మోడి, అమిత షా లు కూడా నామమాత్రంగానే పర్యటిస్తున్నారు తప్ప బిఆర్ ఎస్ అవినీతిపై ఎక్కువగా మాట్లాడడం లేదు అన్న అభిప్రాయం కార్యకర్తలో నాటుకపోయింది. అందుకే కార్యకర్తలు కూడా సైలెంట్ అయిపోయారు.

#### మోసం చేసిన కిషన్ రెడ్డి..

ఇదంతా ఒక ఎత్తు అయితే ఈ రోజు రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రవర్తించిన తీరుతో రాజకీయాలు అత్యంత జుగుప్సాకరంగా తయారు అయ్యాయని ప్రజలు అనుకుంటున్నారు. ఏ రాజకీయ పార్టీ అయిన ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నిస్తుంది. ఎన్నికల వేల అభ్యర్థులను ముందే ప్రకటించి వారికి ప్రచారం చేసుకునే తగిన సమయం ఇస్తుంది. బిఆర్ ఎస్ పార్టీ రెండు నెలల ముందే అభ్యర్థులను ప్రకటించి ప్రచారంలో దూసుకపోతుంది. బిజెపి మాత్రం కొన్ని నియోజకవర్గాలలో ఆఖరి నిమిషంలో అది కూడా నామినేషన్ చివరి రోజు అభ్యర్థులను ప్రకటించింది. ఆఖరి రోజు కేవలం మూడు గంటల వరకే సమయం ఉంటుంది. అభ్యర్థులను 9 గంటలకు ప్రకటిస్తే వాళ్ళు ఎప్పుడు నామినేషన్ వేస్తారు? సంగారెడ్డి అభ్యర్థి విషయంలో జరిగిన సంఘటన చూస్తే మాత్రం కిషన్ రెడ్డి కావాలనే ఆ అభ్యర్థిని మోసం చేశాడు అని సంగారెడ్డి బిజేపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు నామినేషన్ చివరి రోజు ఉదయం 9 గంటలకు సంగారెడ్డి అభ్యర్థిగా దేశ్ పాండే రాజేశ్వరరావును అధికారికంగా ప్రకటించింది. బి ఫాం ఇస్తామని చెప్పి పార్టీ ఆఫీసుకి పిలిపించి కూర్చోపెట్టి అదే సమయంలో వెనకాల పులిమామిడి రాజుకు బీ ఫాం ఇచ్చారు కిషన్ రెడ్డి. పైగా దేశ్ పాండే రాజేశ్వరరావుతో టైమ్ అవుతుంది మీరు వెళ్ళి నామినేషన్ వేయండి, మేము బీ ఫాం పంపిస్తాం అని చెప్పారు. దేశ్ పాండే రాజేశ్వరరావు మాత్రం నామినేషన్ వేయడానికి సంగారెడ్డి వెళ్ళేసరికి పులిమామిడి రాజు బీ ఫాంతో ప్రత్యక్ష మయ్యాడు. దాంతో హతాశుడైన దేశ్ పాండే రాజేశ్వరరావు కిషన్‌రెడ్డికి ఫోన్ చేసి వెక్కి వెక్కి ఏడ్చేశాడు%ా% అభ్యర్థిని మార్చుతున్నామని%ా% కనీసం సమాచారం ఇవ్వలేదని, తనకు బీ ఫామ్ ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటానని అని తన ఆవేదన వ్యక్తం చేశాడు. ఇందుకు సంబంధించిన ఓ వీడియో సోషల్ మెడియాలో వైరల్ గా మారింది. ఇది చూసిన ప్రజలు, బిజేపి కార్యకర్తలు అధ్యక్షుడి స్థానాలో ఉంది కిషన్ రెడ్డి మోసం చేశాడు అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గంట క్రితం అధికారికంగా అది కూడా హై కమాండ్ ప్రకటించిన అభ్యర్థిని ఎందుకు మార్చారో కూడా ఎవరికి అర్థం కాలేదు. ఒకవేళ అభ్యర్థిని మార్చాలి అనుకుంటే బి ఫాం ఇస్తామని చెప్పి ఆఫీసులో కూర్చోబెట్టుకొని, అదే సమయంలో వెనకనుండి పులిమామిడి రాజుకు బీ ఫాం ఎందుకు ఇచ్చారు అని కిషన్ రెడ్డిని ప్రశ్నిస్తున్నారు. ఇది ముమ్మాటికి మోసం చేయడమే అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

#### ఈటల రాజకీయం..

ఇదంతా ఎన్నికల కమిటీ ఛైర్మన్ గా ఉన్న హుజూరాబాద్ ఎంఎల్ఏ ఈటల రాజేందర్ రాజకీయమే అని దేశ్ పాండే రాజేశ్వరరావు అనుచరులు అంటున్నారు. ఎప్పుడైతే ఈటల రాజేందర్ పార్టీలోకి వచ్చాడో అప్పటినుండి పార్టీ దిగజారిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిజేపి అంటే సిద్ధాంతాలు, విలువలు కలిగిన పార్టీ అని కానీ ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే మాత్రం



సిద్ధాంతాలు, విలువలు గాలికి వదిలేసినట్టుందని అంటున్నారు. వేములవాడ లో తన వర్గం అయిన తుల ఉమాకు బీ ఫాం ఇవ్వకుండా చెన్నమనేని వికాస్ రావుకు ఇవ్వడంతోనే బండి సంజయ్ వర్గానికి చెందిన దేశ్ పాండే రాజేశ్వరరావును టార్గెట్ చెసినట్టుందని అనుకుంటున్నారు.

ఏది ఏమైనా రాజకీయాలు మాత్రం ఇంత నీచంగా జుగుప్సాకరంగా తయారు అయ్యాయని కిషన్ రెడ్డి, ఈటల లాంటి నాయకులు ఉన్నంత వరకు తెలంగాణలో బిజేపి పార్టీ బతికి బట్టకట్టదని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మల్లారెడ్డి అంటే జోకుడు, డైలాగులు, డ్యాన్స్

**రాజకీయాల్లోకి ఎందుకు వచ్చారో ప్రజలు ఆలోచించాలే**

**అపర కుబేరులు మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి పేదలకు ఏం చేశారు.?**

**ఫ్యూడల్ మనస్తత్వంతో ప్రజలను వేధిస్తున్న మల్లారెడ్డి**

**మామ అల్లుళ్లను ఓడగొట్టాలా వద్దా ఆలోచించాలంటున్న ఎం ఆర్ శ్రీనివాసరావు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సాధారణ పాల వ్యాపారంతో సైకిల్ కు రెండు క్యాన్లు వేసుకుని బదుకు బండిని స్టార్ట్ చేసిన చామకూర మల్లారెడ్డి, తక్కువ కాలంలోనే వందలాది ఎకరాలకు ఎలా అధిపతి అయ్యాడో మేడ్చల్ మల్కాజిగిరి ప్రజలకు చెప్పాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఎం ఆర్ శ్రీనివాసరావు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. జీవితంలో ఎలాంటి వ్యాపారాలు లేకుండా కేవలం విద్యనే వ్యాపారంగా చేసుకునే వేలాది కోట్ల రూపాయలను మల్లారెడ్డి సంపాదించారా లేదా అని రెండు నియోజకవర్గ ఓటర్లు ఆలోచించాలని కోరారు.

తక్కువ కాలంలోనే మల్లారెడ్డి పేరిట యూనివర్శిటీ, మరో 38 ఇంజనీరింగ్ కాలేజీలు, నాలుగు మెడికల్ కాలేజీలు, రెండు నారాయణ హృదయాలయ, మొత్తం 6కుపైగా పాఠశాలలు, పెట్రోల్ బంకులు, షాపింగ్ మాల్స్, వందల ఎకరాల భూములు, దేవరాంజల్, షామీర్ పేట్, జవహర్ నగర్, మేడ్చల్, ఘట్కేసర్, కీసరలో భారీగా భూమి జాగలు ఇవన్నీ ఎలా వచ్చాయో ప్రజలకు చెప్పాలని, ఫలితంగా ప్రజలు కూడా మల్లారెడ్డి లాగే కోటీశ్వరులు అవుతారన్నారు.

### మల్లారెడ్డి రాజకీయాల్లోకి ఎందుకు వచ్చినట్లు.?

ఏ రాజకీయ నేపథ్యం లేని మల్లారెడ్డి, ఎటువంటి విద్యాభ్యాసం చేయని మల్లారెడ్డి, కనీసం చదవడం, రాయడం చేతగానీ మల్లారెడ్డి రాజకీయాల్లోకి ఎందుకు వచ్చారో మేడ్చల్ మల్కాజిగిరి వాసులు ఆలోచించాలన్నారు. ఇన్నాళ్లు పలు వ్యాపారాలు చేసిన మల్లారెడ్డి, వేలాది కోట్లను ఆర్జించాడని, రాజకీయాల్లో ఆ డబ్బును ఖర్చుపెట్టి పేదలకు అండగా నిలబడుతున్నారా లేదా అనే విషయం ప్రజలు చర్చించుకోవాలని సూచించారు. కోట్లాది రూపాయలున్న మల్లారెడ్డి, తొలిసారి ఎమ్మెల్యేగా గెలవగానే



ఏకంగా 100 కోట్లు మేర ఖర్చు పెట్టి మంత్రి పదవిని పొందాడని ఎమ్మార్ ఆరోపించారు. మల్లారెడ్డి ఇంట్లో, కాలేజీల్లోని బీరువాల్లో కట్టల కట్టల డబ్బు సంచులున్నాయని, వాటితో పేదలకు సేవ చేయాలని సూచించారు.

### అసలు మంత్రిగా జీతం ఎందుకు.?

మంత్రి మల్లారెడ్డికి సేవ చేసే ఉద్దేశం ఉంటే రాజకీయ నేతగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రతీ నెల దాదాపు రూ.4 లక్షల జీతాన్ని పేదలకు ఎందుకు ఖర్చు చేయలేదన్నారు. రాజకీయాల్లోకి కేవలం డబ్బులను, ఆస్తులను కాపాడుకుని, రాజకీయంగా పేదలపై, అణగారిన వర్గాలపై పెత్తనం చెలాయించేందుకే వచ్చారన్నారు. ఈ విషయం అవునో కాదో మంత్రి మల్లారెడ్డి గుండె మీద చేయి వేసుకుని చెప్పాలన్నారు. ప్రజలు ఇలాంటి సేవా భావం లేని రాజకీయ నేతలను గెలిపిస్తే మరోసారి దోపిడికీ గురికాక తప్పదన్నారు. అందుకే మేడ్చల్ మల్కాజిగిరి వాసులంతా ఓట్లేసే ముందు ఆలోచించుకోవాలన్నారు. కేసీఆర్ ను నమ్మి ఓటేసినా మనకు ఎమ్మెల్యేలుగా రోజు కనిపించేది చామకూర మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డిలేనని ప్రజలకు పిలుపునిచ్చారు.

# ముడుపులు కొట్టు...టికెట్ పట్టు

**అర్ధరాత్రి నేతలకు వరాలిచ్చిన శ్రీ గణేష్.?**

**నేతలను చూసి ఊసరవెల్లి సిగ్గు పడుతున్నదా.?**





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఢిల్లీలో కమలం బాస్ లతో తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు భేటీ అయ్యారు. హేమాహేమీలతో గత నెల రోజులుగా కసరత్తు చేసిపార్టీకి విధేయంగా ఉన్న వారికిటికేట్లు కేటాయించారు. మొదటిజాబితాలో 52 మంది అభ్యర్థులను ఎంపిక చేశారు.రెండు, మూడు (35) జాబితాలో మరికొందరు. నాల్గో జాబితాలోజనసేనకు ఎనిమిది స్థానాలువదిలేశారు. మిగితావి నిన్న శుక్రవారం ఉదయం 14 మంది అభ్యర్థులు పేర్లు వెల్లడించారు.అర్ధరాత్రి కత్రీనా హోటల్ లో హై డ్రామా.? నాలుగు విడతల్లో అభ్యర్థులను ప్రకటించి మిగిలిన స్థానాల్లో నరాలు తెగిపోయే ఉత్కంఠలో అభ్యర్థులు ఉంటే అభ్యర్థుల పేర్లు ఖరారు చేయకుండా నాకేంటి అనే మాటలతో అర్ధరాత్రి చర్చలు ,గంట గంటకి మారుతున్న రాజకీయ సమీకరణాలు ఒకసారి మాజీ డిజీపి కృష్ణ ప్రసాద్ పేరు తెరమీదికి రాగా, అనూహ్యంగా అర్ధరాత్రి చర్చలు ఫలించి ఉదయం 10 గంటలకు బిజెపి అభ్యర్థిగా శ్రీ గణేష్ నారాయణ్ పేరు వెలుగులోకి వచ్చింది. స్థానిక బోర్డు మాజీ నేతలు, పలు కీలకమైన బిజెపి నేతలకు పెద్ద మొత్తంలో కానుకలు చేతులు మారినట్లు విశ్వసనీయ సమాచారం.గత రెండు మూడు నెలల నుంచి సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలో ఒకరంటే ఒకరికి పడని బిజెపి నేతలకు కొద్ది రోజులు క్రితం కాంగ్రెస్ కండువా కప్పుకున్న శ్రీ గణేష్ ఎవరు ఊహించని రీతిలో అర్ధరాత్రి చర్చలు కుదరడంతో ఉదయం 10 గంటలకి ప్రచార మాధ్యమాల్లో ఆయన పేరు తెరమీదికి రావడంతో పార్టీ సీనియర్ నాయకులు ఒకసారి గా ఆశ్చర్యానికి గురయ్యారు. ఎప్పుడూ ఒక వేదిక మీద కలవని నేతలందరూ నిన్న శుక్రవారం నామినేషన్ చివరి రోజు సందర్భంగా వివిధ వార్డుల నుంచి కళాకారులతో డప్పు చప్పుళ్ళ మధ్య ఊరేగింపుగా జై బిజెపి జై జై మోడీ అంటూ నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన శ్రీ గణేష్ కు మద్దతుగా ర్యాలీగా వచ్చారు.

### శ్రీ గణేష్ రాజకీయ చరిత్ర..

శ్రీ గణేష్ నారాయన్ రాజకీయ గురువు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గీతారెడ్డి. 2014లో కంటోన్మెంట్ నియోజకవర్గము నుండి టికెట్ ఆశించిన ఆయన, ఏఐసీసీ నుంచి తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో ఓయూ జెఎసి గజ్జలకాంతంకు సీటు కేటాయించడంతో , శ్రీ గణేష్ కు భంగం తప్పలేదు. 2014 నుండి 2017 వరకు రాజకీయాలకు దూరంగా ఉన్న శ్రీ గణేష్, 2018 సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి తన రాజకీయ భవిష్యత్తును పరీక్షించుకునేందుకు కాంగ్రెస్ మెట్ల ఎక్కిన కూడా ఆయనకు నిరాశే ఎదురైంది. ఆనాటి కాంగ్రెస్ నేత రేవంత్ రెడ్డి స్వయంగా ఆయన కార్యాలయంకు చేరుకొని పార్టీలోకి రావాలని ఆహ్వానించి, టికెట్ ఇవ్వకుండా అవమానించారని శ్రీ గణేష్ వాపోయాడు. ఆ తర్వాత సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి పార్టీ నుండి కంటోన్మెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచి ఓటమిని చవి చూశాడు. 2018 నుండి 2020 వరకు రాజకీయాలకు దూరంగా ఉండి అజ్ఞాతవాసం అనుభవించి, 2021 లో బిఆర్ఎస్ నేత మర్రి రాజశేఖర్ రెడ్డి ఆహ్వానించడంతో బీఆర్ఎస్ కండువ కప్పుకున్నారు. గత రెండేళ్లుగా సామాజిక సేవ చేస్తూ ప్రజలను చైతన్యపరిచి,పేద నిరుపేదలకు అండగా నిలుస్తూ పలు సామాజిక కార్యక్రమాలు చేస్తూ, ప్రజల మధ్య ఉన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి మాసంలో ఎమ్మెల్యే సాయన్న హఠాత్మరణంతో మళ్లీ తెర మీదికి వచ్చి తన రాజకీయ భవిష్యత్తును వెతుక్కున్నారు. గత తొమ్మిది నెలలుగా కంటోన్మెంట్ నియోజకవర్గం భారాసా నేతగా సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల తో పాటు తన వ్యక్తిగత నిధులతో ప్రజలకు అండగా నిలుస్తూ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యాడు. చివరికి 2023 ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో ఆ పార్టీ నుండి టికెట్టు ఆశించి భంగపడి, తిరిగి మళ్లీ రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. హస్తం గూటిలో చేరి, అస్తవ్యస్తంగా ఉందని తెలుసుకుని, మొన్న అర్ధరాత్రి కమలం బాసులతో చీకటి ఒప్పందాలు వేసుకొని అందర్నీ ఆశ్చర్యపరుస్తూ తెర మీదికి వచ్చాడు. తెర మీదికి వచ్చి రాగానే నామినేషన్ దాఖలు చేసేందుకు కంటోన్మెంట్ బోర్డ్ కు చేరుకున్నారు, అలాగే కంటోన్మెంట్ బోర్డ్ సివిల్ మెంబర్ రామకృష్ణ బిజెపి కార్యాలయం నుండి బీఫామ్ తీసుకువచ్చి అభ్యర్థి శ్రీ గణేష్ కు అందజేసి నామినేషన్ దాఖలు చేయడం విశేషం. నామినేషన్ ప్రక్రియ పూర్తి చేసుకున్న శ్రీ గణేష్ బయటికి రాగానే, స్థానిక నేతలు కార్యకర్తలు బాజా భజంత్రీలతో స్వాగతం పలికి ఆనందోత్సవాల మధ్య ఊరేగారు.



### కంటోన్మెంట్ బిజెపిలో సంతృప్తి..

కంటోన్మెంట్ నియోజకవర్గం సీనియర్ నాయకురాలు రజిని తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. సుదీర్ఘ కాలం పాటు పార్టీ కోసం పని చేసిన తనకు టికెట్ ఇవ్వకుండా అన్యాయం చేశారని ఆరోపించారు. బిజెపి పార్టీ టికెట్ను అనూహ్యంగా మార్చి అర్ధరాత్రి పార్టీలో సభ్యత్వం లేని అభ్యర్థికి కేటాయించడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు.పార్టీ తనకు అన్యాయం చేసిందని రాష్ట్ర నాయకులు మొండి చేయి చూపారని ఆమె ఆరోపించారు. అర్ధరాత్రి కంటోన్మెంట్ బిజెపి రాజకీయాల్లో అనూహ్య మార్పు చోటు చేసుకోవడంతో తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. 35 ఏళ్ళుగా కష్టపడి పార్టీ కోసం పనిచేసిన తమకు నేతలు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఊసరవెల్లి లాగా రాత్రికి రాత్రి పార్టీ కండువాలు మార్చిన నేతకు ఏ విధంగా టికెట్ ఇస్తారని ఈ సందర్భంగా ఆమె ప్రశ్నించారు. పార్టీ సిద్ధాంతాలకు లోబడి పార్టీ క్యాడర్ను కాపాడుకుంటూ ప్రజల్లో నిలిచిన తమకు ఇంతటి పరా భావం ఎదురవడం ఏం చేయాలో తెలియక కుమిలి పోయారు. చేసేదేమి లేక బిజెపి రెబల్గా నామినేషన్ దాఖలు చేసి నేరుగా పార్టీ కార్యాలయం చేరుకొని అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని నిలదీసేందుకు ప్రయత్నం చేయగా ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో బిజెపి రెబల్గా ఎన్నికల్లో పోటీ చేసేందుకు రజిని సిద్ధమయ్యారు. నియోజకవర్గంలో కొందరు వార్డు స్థాయి నేతలు కూడా బరిలో నిలిచిన అభ్యర్థి శ్రీ గణేష్ కు మేము సహకరించమని స్పష్టం చేశారు. ఇంతటి ఘోరాన్ని ఈ పాపాన్ని మా కన్నులతో చూడలేము అని చెప్పేసి వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు నాయకులు కావాలని ఇంతటి దారుణానికి పాల్పడ్డారని ఆరోపించారు. అయినా పార్టీ పైన అభిమానంతో పార్టీలో కొనసాగుతాము తప్ప ఈ ఎన్నికల్లో అభ్యర్థి కి సహకరించేది ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

### బిజెపి అభ్యర్థి శ్రీ గణేష్..

కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే బిజెపి పార్టీ అభ్యర్థి ఎన్నికల్లో గెలిచి తీరాలని శ్రీ గణేష్ స్పష్టం చేశారు. వారసత్వ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి కట్టుబడి ఉన్న ఏకైక పార్టీ బిజెపి అని ఆయన ఈ సందర్భంగా మీడియాకు వివరించారు. సర్వేల పేరుతో ఎవరు గెలుస్తారని పార్టీ నిర్వహించిన తరువాత మోసాలకు తెర లేపుతున్నారని, వారి రాజకీయ భవిష్యత్తును అంధకారములోకి నెట్టేస్తున్నారని స్పష్టం చేశారు.ప్రజలకు అందుబాటులో ఉండే నేతలకు పట్టం కట్టాలని ప్రజలకు సూచించారు.కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధిపై చట్టసభల్లో నిలదీసే ఎమ్మెల్యే కావాలి, ఇన్నాళ్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ఏ ఒక్కరు కూడా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయలేదని ఆయన ఆరోపించారు.

మరోవైపు కాంగ్రెస్ బిఆర్ఎస్ లు రాజకీయ వారసత్వానికి తెర లేపారని ఈ సందర్భంగా దుమ్మెత్తురు. తనకు టికెట్ ఇచ్చి బలపరిచినందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, కంటోన్మెంట్ బోర్డ్ సివిలియన్ మెంబర్ రామకృష్ణ, స్థానిక నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. వీరందరి సహకారంతో గెలిచి తీరుతాని ధీమా వ్యక్తం చేశారు.

## ఖతార్‌లో ఎనిమిది మంది
# మరణశిక్షలపై భారత్ అప్పీల్



**న్యూ ఢిల్లీ** (ప్రశ్న న్యూస్): తమ దేశంలో గూఢచర్యానికి పాల్పడ్డారనే ఆరోపణలపై ఎనిమిది మంది మాజీ భారతీయ నావికాదళ అధికారులపై ఖతర్ దేశ న్యాయస్థానం విధించిన మరణశిక్షపై అప్పీల్ చేశామని భారత్ వెల్లడించింది. సంబంధిత అంశాలను ఢిల్లీలో విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి అరీందమ్ బాగ్చీ వివరించారు. 'మంగళవారమే ఆ ఎనిమిది మందితో సంప్రదిం పులు జరిపే అవకాశం దోహా నగరంలోని భారతీయ ఎంబసీ దౌత్యాధికారులకు లభించింది. నిర్బంధంలో ఉన్న మాజీ నావికాధికారులతో మనవాళ్లు మాట్లాడారు. వారికి న్యాయ, దౌత్యపరమైన పూర్తి రక్షణ కలిపించేందుకు భారత ప్రభుత్వం కృషిచేస్తోంది' అని బాగ్చీ అన్నారు. వీరికి మరణశిక్ష ఖరా రుచేస్తూ ఖతర్ కోర్టు అక్టోబర్ 26వ తేదీన తీర్పు ఇవ్వగానే భారత ప్రభుత్వం ఈ అంశాన్ని తీవ్రమై నదిగా పరిగణించింది. వారికి విముక్తి కలిపించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, అనుసరించాల్సిన దౌత్య మార్గాలను అన్వేషిస్తోంది. 'అల్ దహ్రా గ్లోబల్ అనే ప్రైవేట్ కంపెనీలో పనిచేసిన వీరిపై ఖతర్ మరణశిక్ష మోపింది. తీర్పు వివరాలు అత్యంత గోప్యమైనవి. వీటిని కేవలం న్యాయ బృం దంతోనే భారత్ పంచుకుంటోంది. తదుపరి చర్యలకు సిద్ధమయ్యాం. ఇప్పటికే అప్పీల్ కూడా చేశాం. బాధితుల కుటుంబాలతో మాట్లాడాం. ఇటీవలే వారి కుటుంబసభ్యులను భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ స్వయంగా కలిసి ధైర్యం చెప్పారు' అని బాగ్చీ చెప్పారు. అసలు వీరు ఏ విధమైన గూఢచర్యానికి పాల్పడ్డారనే వివరాలను ఇంతవరకు ఖతర్ న్యాయస్థానం బహిరంగంగా వెల్లడించలేదు. కేసులోని సున్నితత్వం దృష్ట్యా ఈ అంశంపై భారత్ తరఫున ఉన్నతాధికారులూ బహిరంగంగా ఏమీ మాట్లాడలేదు.

# యుద్ధం వేళ
# సైనికుల వీర్య సేకరణ !



**జెరూసలెం,**(ప్రశ్న న్యూస్): ఇజ్రాయెల్- హమాస్ యుద్ధంలో తీవ్ర ప్రాణ నష్టం జరుగుతోంది. ఇజ్రాయెల్‌లో 1400 మంది చనిపోగా.. గాజాలోనూ 10వేల మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన సైనికులు, సామాన్య యువకుల వీర్యాన్ని సేకరించేందుకు బాధిత కుటుంబీకులు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడైంది. తమ వాళ్లు చనిపోయిన విషయం తెలిసిన వెంటనే వారు వైద్య నిపుణులను సంప్రదిస్తున్నారు. తాజా యుద్ధం మొదలైనప్పటి నుంచి 33 మంది నుంచి సేకరించినట్లు స్పెర్మ్ బ్యాంక్‌లు వెల్లడించాయి. ఈ క్రమంలో దీనిలో ప్రస్తుతమున్న కొన్ని నిబంధనలను కూడా ఇజ్రాయెల్ ప్రభుత్వం తాజాగా సడలించడం గమనార్హం. శిథిలాల్లో చిక్కుకుపోయిన శవాల ఆచూకీ తెలుసుకునేందుకు ఇజ్రాయెల్ అధికారులు ప్రత్యేక ఆపరేషన్ చేపడుతున్నారు. గద్దలు, రాబందుల సాయంతో ఎక్క డెక్కడ మృతదేహాలు ఉన్నాయో గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఆపరేషన్‌లో పాలుపంచుకున్న అటవీశాఖ నిపుణుడు ఒహాద్ హట్జోఫే మీడియాకు వెల్లడించారు. గద్దలు, రాబం దుల కాళ్లకు జియోట్యాగ్‌లు కట్టి.. వాటిని బయటకు వదులుతున్నామని, అవి కుళ్లిపోయిన శవాలు ఉండేచోట వాలుతుంటే జియోట్యాగ్ ఆధారంగా గుర్తిస్తున్నామని తెలిపారు. తొలుత ఇజ్రాయెల్ సైనికుల ఆచూకీని గుర్తించేందుకు ఈఐటీఏఎన్ యూనిట్ ఈ విధానాన్ని అనుసరించేది.

భవిష్యత్తులో గర్భధారణకు వీలుగా చనిపోయిన వ్యక్తి నుంచి వీర్య కణాలను సేకరిస్తారు. ఈ విధానాన్ని మరణాంతర వీర్య సేకరణ అంటారు. వ్యక్తి మరణించిన 24 నుంచి 36 గంటల్లోనే ఈ పక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. అనంతరం వాటిని అతిశీతల ఉష్ణోగ్రత వద్ద భద్రపరుస్తారు. అవసరమైనప్పుడు ఇంట్రాసైటోఎ÷-లాస్మిక్ స్పెర్మ్ ఇంజెక్షన్ (ఐవీఎఫ్ తరహా ) విధానంలో గర్భధారణకు ప్రయత్నిస్తారు. అయితే, ఆ వీర్యం మరణించిన లేదా సజీవంగా ఉన్న వారి నుంచి సేకరించినా ఐవీఎఫ్ విజయావకాశాలు మాత్రం ఒకేవిధంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇజ్రాయెల్ నిబంధనల ప్రకారం, పె÷-లళైన, పెళ్లి కాని వ్యక్తుల నుంచి వీర్యాన్ని సేకరించవచ్చు. అయితే, వివాహం కాని యువకుడైతే అందుకు అక్కడి ఫ్యామిలీ కోర్టు అనుమతి తప్పనిసరి. అదే పె÷-లళైన వ్యక్తి విషయానికొస్తే భార్య అభ్యర్థన మేరకు వీటిని సేకరించాల్సి ఉంటుంది. కానీ, మరణించిన వారి నుంచి వీటిని సేకరించడం సవాలుతో కూడుకున్న పని. అయితే, పెళ్లి కాని యువకుల నుంచి కోర్టు అనుమతి తప్పనిసరి నిబంధనను ఇజ్రాయెల్ ప్రభుత్వం సడలించింది. అంతేకాకుండా ఇటువంటి వారికి సాయం చేసేందుకు నాలుగు స్పెర్మ్ బ్యాంకులు 24గంటల పాటు పనిచేసేలా ఐడీఎఫ్ నుంచి ప్రత్యేక యూనిట్లను ఏర్పాటు చేసింది.కాగా, యుద్ధం మొదలైనప్పటి నుంచి చనిపోయిన 33 మంది యువకుల వీర్యాన్ని సేకరించినట్లు ప్రభుత్వం పేర్కొంది. వీరిలో నలుగురు సాధారణ పౌరులు కాగా.. 29 మంది సైనికులు ఉన్నారు. కేవలం కుటుంబీకులే కాకుండా పిల్లల కోసం ప్రయత్నించే ఎంతో మంది మహిళలు వీర్య దాతల కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో సాధారణంగా రంగు, ఆకృతి, దేహ దారుఢ్యం కలిగిన వ్యక్తుల కంటే దేశం కోసం పోరాడే సైనికుల వీర్యానికే స్థానికంగా భారీ డిమాండు పెరుగుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ముఖ్యంగా అక్కడ కృత్రిమ గర్భధారణకు ప్రయత్నించే మహిళల్లో ఎక్కువగా సైన్యంలో (ఐడీఎఫ్) సేవలందించేవారికే అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు స్థానిక స్పెర్మ్ బ్యాంకులు గతంలో పేర్కొన్నాయి. అక్కడ దాతలుగా నమోదు చేసుకున్న వారిలో ఎక్కువగా సైన్యంలో పనిచేసిన వారేనని తెలిపాయి.

# ఓడపై రష్యా క్షిపణి దాడి



**కీవ్,** (ప్రశ్న న్యూస్): ఉక్రెయిన్‌లోని ఒడెస్సా పోర్టులో ఉన్న లైబీరియా జెండాలున్న ఓడపై గురువారం రష్యా క్షిపణి దాడి జరిపింది. ఈ ఘటనలో పోర్టు కార్మికుడు మరణించారు. నౌకా సిబ్బందిగా ఉన్న ముగ్గురు ఫిలిప్పీన్స్ పౌరులు గాయపడ్డారు. ఈ ఓడ ఏ దేశానికి చెందినదన్న వివరాలు తెలియరాలేదు. అయితే అది చైనాకు ఇనుప ఖనిజాన్ని తరలిస్తోందని ఉక్రెయిన్ మంత్రి కుబ్రకోవ్ తెలిపారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588